



Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 242 | ఆదివారం 22 ఫిబ్రవరి 2026 | పేజీలు : 10 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## నక్సల్స్‌ను ఏరివేసినట్లే
## చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమే : అమిత్ షా

- అక్రమ వలసదారులను ఓటరు జాబితా నుంచే కాదు దేశం నుంచి తొలగిస్తామన్న అమిత్ షా
- అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని రాహుల్ గాంధీ చెప్పారన్న అమిత్ షా
- కానీ కాంగ్రెస్‌కు వారే ఓటు బ్యాంకు కాబట్టి పంపించలేరని విమర్శ




2లో

## నేను పార్టీ అధ్యక్షుడిని అయ్యే నాటికి
## పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉంది

- పార్టీలో కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి
- నేతలందరినీ కలిసి తన ఆలోచన చెప్పి వారిని ఒప్పించానన్న సీఎం
- అందరి కృషి వల్ల తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకున్నదన్న ముఖ్యమంత్రి

2లో



పవన్ కల్యాణ్ చొరవతో
## కొణిదెల గ్రామానికి మహర్దశ

- రూ. 50 లక్షల విరాళంతో 90,000 లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం
- వివిధ పథకాల ద్వారా గ్రామానికి రూ. 6 కోట్లకు పైగా నిధులు
- ఎన్నికల ముందు ఇచ్చిన దత్తత హామీని నెరవేరుస్తున్న పవన్
- రోడ్లు, డ్రైన్లు, ఇళ్ల నిర్మాణంతో గ్రామ రూపురేఖల మార్పు



2లో

## మన స్నేహాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటా

- గౌతమ్ రెడ్డిని స్మరించుకున్న జగన్
- మేకపాటి గౌతమ్ రెడ్డి వర్ధంతి

2లో

## అంబటి రాంబాబు, జక్కంపూడి రాజాలపై కేసు నమోదు

- రాజమండ్రి నుంచి గుంటూరు వస్తూ కార్లతో ర్యాలీ
- తమ నోటీసులను ఉల్లంఘించారంటూ అంబటి, జక్కంపూడిలపై కేసు నమోదు
- కేసును విచారిస్తున్న రాజమండ్రి ప్రకాశ్ నగర్ సీఐ



## కాంగ్రెస్ కార్యకర్తల నిరసన దిగ్భ్రాంతి కలిగించింది

- ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం
- దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేలా వ్యవహరించారని తీవ్ర విమర్శ
- ప్రతిష్టాత్మక వేదికలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్న లోకేశ్
- ఆవిష్కరణలపై దృష్టిపెట్టి దేశాన్ని నిర్మించుకోవాలని పిలుపు

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## ఆ ‘నాటకాల రాయుడు’
# రోజుకో వేషం వేశాడు

- తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ దోషులను కఠినంగా శిక్షిస్తామన్న సీఎం చంద్రబాబు
- అక్రమాల నుంచి తప్పించుకోడానికే హెరిటేజ్ పై వైసీపీ నిందలు
- అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వైసీపీ బూతుల పార్టీనేనని విమర్శ
- రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యతలో ప్రజలు కలిసిరావాలని పిలుపు
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయిమయం చేసిందని ఆరోపణ

అమరావతి - సూర్య వాస్తవం

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జరిగిన నెయ్యి కల్తీ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ మహా పాపానికి పాల్పడిన నిందితులను నడిరోడ్డుపై నిలబెట్టి శిక్షిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. వారి కల్తీ అక్రమాల నుంచి తప్పించుకోవడానికే ఇప్పుడు హెరిటేజ్ సంస్థపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన ‘స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర’ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2024కు ముందు తిరుమల దర్శనానికి వెళ్లిన ప్రతి భక్తుడికి లడ్డూ ప్రసాదం నాణ్యత తగ్గిపోయిన విషయం అనుభవంలోకి వచ్చిందన్నారు. శ్రీవారి ప్రసాదం పవిత్రతను దెబ్బతీసే అధికారం ఎవ్వరికీ లేదని, కానీ గత పాలకులు దాన్ని అపవిత్రం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

“వారు కొనుగోలు చేసిన నెయ్యి నమూనాలను గుజరాత్‌లోని నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డుకు (డీఐఐడీ) పరీక్షల నిమిత్తం పంపిస్తే, అది అసలు నెయ్యే కాదని, అందులో జంతువుల కొవ్వు కలిసిందని ల్యాబ్ నివేదిక ఇచ్చింది. దీనిపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సెట్) సైతం తన నివేదికలో కీలక విషయాలను వెల్లడించింది. సరఫరా చేసింది నెయ్యి కాదని, కేవలం రసాయనాలతో తయారు చేసినట్లు తేల్చింది” అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ తప్పును తాము బయటపెడుతుంటే, దొంగే దొంగా అని అరిచినట్లుగా తిరిగి ప్రభుత్వంపైనే బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు.



### నాటకాల రాయుళ్లది రోజుకో వేషం

వివేకానంద రెడ్డి హత్య ఘటనను ప్రస్తావిస్తూ... ఆ ‘నాటకాల రాయుడు’ రోజుకో వేషం వేశాడని, చివరకు తన చిన్నాన్న కుమార్తె కూడా మోసపోయేలా నాటకాలు రక్తి కట్టించాడని పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి విమర్శించారు. అలాంటి వారే ఇప్పుడు తిరుమల నెయ్యి విషయంలోనూ అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. మసీదు, చర్చి, దేవాలయం ఏదైనా వాటి పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందుకే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించామని తెలిపారు. శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు

- మిగతా 8లో..

## ఏపీ లిక్కర్ కేసులో వాసుదేవరెడ్డికి రిమాండ్

- కుంభకోణంలో వాసుదేవరెడ్డిదే కీలకపాత్ర అని తేల్చిన సిట్
- ఆన్‌లైన్ వ్యవస్థను మ్యాన్యువల్‌గా మార్చి స్కాంకు పాల్పడినట్లు నిర్ధారణ
- అధికారులను, సిబ్బందిని సిండికేట్‌గా నడిపించారని ఆరోపణ
- విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధింపు

2లో

## 26 నుంచి జనసేన ఉద్యమి సభ్యత్వాలు..

- పార్టీ నేతలతో నాదెండ్ల మనోహర్ టెలికాన్ఫరెన్స్
- క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచన
- జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలన్న నాదెండ్ల

2లో

## ఏపీ లిక్కర్ కేసులో
# వాసుదేవరెడ్డికి రిమాండ్

**- కుంభకోణంలో వాసుదేవరెడ్డిదే కీలకపాత్ర అని తేల్చిన సిట్**
**- ఆన్‌లైన్ వ్యవస్థను మ్యాన్యువల్‌గా మార్చి స్కాంకు పాల్పడినట్లు నిర్ధారణ**
**- అధికారులను, సిబ్బందిని సిండికేట్‌గా నడిపించారని ఆరోపణ**
**- విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధింపు**

**అమరావతి– సూర్య వాస్తవం**



ఏపీ లిక్కర్ స్కామ్ దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా మరో అరెస్ట్ జరిగింది. ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషన్ (ఏపీబీసీఎల్) మాజీ ఎండీ, ఐఆర్టీఎస్ అధికారి వాసుదేవరెడ్డిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. వైసీపీ హయాంలో జరిగిన మద్యం స్కాంకు సంబంధించి విజయవాడలోని ఏపీబీసీఎల్ కార్యాలయం నుంచి ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, కీలక పత్రాలను చోరీ చేశారంటూ ఆయనపై ఫిర్యాదు అందింది. ఈ క్రమంలో ఆయనపై ఆధారాల ధ్వంసం, చోరీ, నేరపూరిత కుట్ర అభియోగాలతో 2024 జూన్‌లో కేసు నమోదు అయింది. ఈ కేసులో ఆయన ఏ2గా ఉన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఐడీ సోదాలకు వెళ్లిన సమయంలో వాసుదేవరెడ్డి పరారయ్యారు. అప్పటి నుంచి అజ్ఞాతంలో ఉండగా... తాజాగా సీఐడీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు.

## నేను పార్టీ అధ్యక్షుడిని అయ్యే నాటికి
# పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉంది

**- పార్టీలో కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి**
**- నేతలందరినీ కలిసి తన ఆలోచన చెప్పి వారిని ఒప్పించానన్న సీఎం**
**- అందరి కృషి వల్ల తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకున్నదన్న ముఖ్యమంత్రి**

**హైదరాబాద్ – సూర్య వాస్తవం**

తాను టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీలో కూడా కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని, నేతలందరినీ కలిసి తన ఆలోచన చెప్పి వారిని ఒప్పించానని గుర్తుచేసుకున్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీలో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీలో లేదని వెల్లడించారు. మనలో మనం కొట్టుకుంటే పార్టీలో కష్టపడి పనిచేసే లక్షలాది మంది కార్యకర్తలకు అన్యాయం చేసినట్లు అవుతుందని అన్నారు. అందరి కృషి వల్లే తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకున్నదని అన్నారు. డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చామని, ఎమ్మెల్యే టిక్కెట్లు రాని వారికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన మరో అరవై మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి వెల్లడించారు. పార్టీలో అందరి పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని హెచ్చరించారు. పార్టీ కోసం శ్రమించే వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. మెరిట్ ప్రకారమే పార్టీలో అవకాశాలు వస్తాయన్నారు. డీసీసీ పదవి ఎంతో విలువైనదని, దీనిని ఏమాత్రం దుర్వినియోగం చేసుకోవద్దని హితవు పలికారు. మంచి ప్రతిభ కనబరిస్తే ఆ తర్వాత ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి కూడా కావొచ్చని అన్నారు. నాయకులు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం వేల కోట్ల రూపాయలను ఆ రోజుల్లోనే త్యాగం చేశారని, జవహర్ లాల్ నెహ్రూ జైల్లో ఉన్నారని తెలిపారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు.

# 26 నుంచి జనసేన ఉద్యమి సభ్యత్వాలు..

**- పార్టీ నేతలతో నాదెండ్ల మనోహర్ టెలీకన్ఫరెన్స్**
**- క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచన**
**- జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలన్న నాదెండ్ల**

**అమరావతి– సూర్య వాస్తవం**

జనసేన పార్టీ బలోపేతం దిశగా ఆ పార్టీ మరో కీలక అడుగు వేస్తోంది. జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 26న ప్రారంభం కానుంది. ఈ ప్రణాళికపై పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన జనసేన అగ్రనేత, మంత్రి నాదెండ్ల మనోహర్... క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రెండు వారాల సమయాన్ని వినియోగించుకుని సమష్టిగా భారీగా సభ్యత్వాలను చేయించేలా లక్ష్యాలు పెట్టుకోవాలని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించనున్నట్టు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలు సేకరించి స్పష్టమైన నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో చొరవ చూపితే పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెప్పారు. జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలని... కొత్త సభ్యుల చేరికపై దృష్టి పెట్టాలని సూచించారు. గతంలో 12.6 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని... ఈసారి రెట్టింపు సభ్యత్వాలు లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు.

## ఆ 'నాటకాల రాయుడు'
# రోజుకో వేషం వేశాడు

(మొదటిపేజీ తరువాయి)

వెంకటేశ్వర స్వామి ఫొటోలను చెప్పులతో పట్టుకుని, సభలో రాజకీయం చేసి, ఆ తర్వాత ఫొటోలను అక్కడే పడేసి వెళ్లారని, వారికెందుకు ఇంత అహంకారమని ప్రశ్నించారు.

**అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా అది బూతుల పార్టీనే**

వైసీపీ నేతల భాషపై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గతంలో అసెంబ్లీలో నా భార్యపై అత్యంత నీచంగా మాట్లాడి వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఆ పార్టీ బూతులు మాట్లాడటం మాత్రం మానలేదు. ఆబోతుల మాదిరిగా తయారై రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. వారితో తిట్టించుకోవడానికే మనం రాజకీయం చేస్తున్నామా?" అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొందరు చెత్త రాజకీయాలు, రౌడీ రాజకీయాలు చేస్తున్నారని, పరామర్శల పేరుతో వెళ్లి అమాయకులను తమ కార్ల కింద తొక్కించి చంపుతారని, కానీ వారిని పరామర్శించరని విమర్శించారు.

**రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలి**

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేశారని, పరిశ్రమలను తరిమికొట్టి ఆంధ్రప్రదేశ్‌పై ఉన్న నమ్మకాన్ని పోగొట్టారని చంద్రబాబు ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు, భవిష్యత్ ఆదాయాన్ని సైతం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభమైందని తెలిపారు. గత పాలకులు రాష్ట్రాన్ని గంజాయిమయం చేశారని, తమ ప్రభుత్వంలో మత్తు పదార్థాలు సేవించి ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందనే భయంతోనే మదనపల్లి అత్యాచార కేసులో నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. శాంతిభద్రతలకే తన తొలి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. చెడును నిరాకరించే శక్తి ప్రజల్లో వచ్చినప్పుడే రాజకీయ ప్రక్షాళన సాధ్యమవుతుందని, రాష్ట్రాన్ని కాపాడుకునే ఈ బృహత్కార్యంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమే: అమిత్ షా

**- అక్రమ వలసదారులను ఓటరు జాబితా నుంచే కాదు దేశం నుంచి తొలగిస్తామన్న అమిత్ షా**
**- అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని రాహుల్ గాంధీ చెప్పారన్న అమిత్ షా**
**- కానీ కాంగ్రెస్‌కు వారే ఓటు బ్యాంకు కాబట్టి పంపించలేరని విమర్శ**

**న్యూఢిల్లీ– సూర్య వాస్తవం**

నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమేనని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అసోంలోని కామ్‌రూప్‌లో పోలీస్ శాఖ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రమ వలసదారులను కేవలం ఓటరు జాబితా నుంచి మాత్రమే కాదని, దేశం నుంచి కూడా తొలగిస్తామని అన్నారు. చొరబాటుదారులు ఆక్రమించిన స్థలాల నుంచి వారిని తరిమికొడితే మరోచోట నివాసం ఏర్పరుచుకునే అవకాశం ఉందని, కాబట్టి వారిని దేశం నుంచే పంపించివేయాలని అన్నారు. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తుచేశారు. వారు చెప్పిన మాటలు విశ్వసించవద్దని, ఎందుకంటే వారికి చొరబాటుదారులే ఓటు బ్యాంకు కాబట్టి వారిని పంపించలేరని అన్నారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు అసోంకు ముప్పుగా పరిణమించాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి వస్తే కాంగ్రెస్ కట్టుబడి ఉంటే పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే ఐదేళ్ల కాలంలో అసోంను పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల నిరసన
# దిగ్భ్రాంతి కలిగించింది

**- ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం**
**- దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేలా వ్యవహరించారని తీవ్ర విమర్శ**
**- ప్రతిష్టాత్మక వేదికలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్న లోకేశ్**
**- ఆవిష్కరణలపై దృష్టిపెట్టి దేశాన్ని నిర్మించుకోవాలని పిలుపు**

**అమరావతి– సూర్య వాస్తవం**

ఢిల్లీలో నిన్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026"లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సృష్టించిన గందరగోళంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం, విచారం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై వారి ప్రవర్తన దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. ఏఐ రంగంలో ఎదుగుతున్న భారత్ శక్తిని ప్రపంచానికి చాటేందుకు ఉద్దేశించిన సదస్సులో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "ఏఐ సూపర్ పవర్‌గా భారత్ ఎదుగుతున్న తీరును ప్రదర్శించేందుకు ఈ సదస్సు ఒక గొప్ప అవకాశం. అలాంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమాన్ని రాజకీయ వేదికగా మార్చడం ద్వారా ప్రపంచం ముందు మనందరి ప్రతిష్ఠను తగ్గించారు. ఇది దిగ్భ్రాంతికరం, విచారకరం" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం ఇంతకంటే మెరుగైన గౌరవానికి అర్హమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం ఇలాంటి చిల్లర రాజకీయాలను పక్కనపెట్టి, ఆవిష్కరణలు, నైపుణ్యం ద్వారా దేశ నిర్మాణానికి ప్రాధాన్యత ఇద్దాం" అని లోకేశ్ పిలుపునిచ్చారు. దేశ ప్రతిష్ఠకు సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయడం తగదని ఆయన హితవు పలికారు.

# మన స్నేహాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటా

**- గౌతమ్ రెడ్డిని స్మరించుకున్న జగన్**
**- మేకపాటి గౌతమ్ రెడ్డి వర్ధంతి**

**అమరావతి– సూర్య వాస్తవం**

మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి వర్ధంతి నేడు. ఈ సందర్భంగా తన స్నేహితుడు గౌతమ్ రెడ్డిని వైసీపీ అధినేత జగన్ స్మరించుకున్నారు. ఎక్స్ వేదికగా భోవోద్వేగంతో కూడిన పోస్టును పెట్టారు. మన స్నేహాన్ని, జ్ఞాపకాలను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని తెలిపారు. ఒక స్నేహితుడిగా, సోదరుడిగా ఎప్పటికీ గుర్తుండి పోతావని ట్వీట్ లో పేర్కొన్నారు. గౌతమ్ రెడ్డితో జగన్ ఎంతో సన్నిహితంగా ఉండేవారనే విషయం తెలిసిందే. 2022 ఫిబ్రవరి 21న గౌతమ్ రెడ్డి మృతి చెందారు. గుండెపోటుకు గురైన ఆయన హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఐసీయూలో దాదాపు 90 నిమిషాల పాటు వైద్యులు అత్యవసర చికిత్సలు చేసినప్పటికీ ఆయన ప్రాణాలు దక్కలేదు.

## పవన్ కల్యాణ్ చొరవతో
# కొణిదెల గ్రామానికి మహర్దశ

**- రూ. 50 లక్షల విరాళంతో 90,000 లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం**
**- వివిధ పథకాల ద్వారా గ్రామానికి రూ. 6 కోట్లకు పైగా నిధులు**
**- ఎన్నికల ముందు ఇచ్చిన దత్తత హామీని నెరవేరుస్తున్న పవన్**
**- రోడ్లు, డ్రైన్లు, ఇళ్ల నిర్మాణంతో గ్రామ రూపురేఖల మార్పు**

**అమరావతి– సూర్య వాస్తవం**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవతో నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలంలోని కొణిదెల గ్రామ రూపురేఖలు మారుతున్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గ్రామాభివృద్ధికి నడుం బిగించిన పవన్, తన వ్యక్తిగత విరాళంతో పాటు ప్రభుత్వ పథకాల ద్వారా కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించారు. ఆయన అందించిన రూ. 50 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా గ్రామస్థుల దశాబ్దాల తాగునీటి కష్టాలు తీరనున్నాయి. 2019 ఎన్నికల ప్రచార సమయంలో తన ఇంటి పేరుతో ఉన్న కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం, గత ఏడాది నియోజకవర్గ పర్యటనలో రూ. 50 లక్షల విరాళం అందజేశారు. గ్రామస్థుల ప్రధాన సమస్య అయిన తాగునీటి ఎద్దడిని అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, ఆ నిధులతో 90,000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు నిర్మించాలని సూచించారు. ఈ ట్యాంకు ద్వారా గ్రామంలోని సుమారు 2,000 మందికి రక్షిత తాగునీరు అందనుంది. వేసవికి ముందే నిర్మాణం పూర్తి కావడం పట్ల పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేస్తూ, అధికారులను అభినందించినట్లు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ ట్యాంకుతో పాటు ప్రభుత్వ పథకాల ద్వారా సుమారు రూ. 6 కోట్లకు పైగా నిధులను గ్రామానికి మళ్లించారు. 'పల్లెపండగ 1.0' కింద రూ. 20 లక్షలతో మూడు అంతర్గత రహదారులు పూర్తి కాగా, 'పల్లెపండగ 2.0'లో రూ. 45 లక్షలతో ఏడు సీసీ రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయి. గ్రామీణ రహదారి అభివృద్ధి సబ్ ప్లాన్ కింద కొణిదెల జిల్లా పరిషత్ స్కూల్ నుంచి లక్ష్మాపురం వరకు 5 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 4 కోట్లు, ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి గ్రామానికి రహదారి పునరుద్ధరణకు రూ. 45 లక్షలు మంజూరు చేయించారు. వీటితో పాటు గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు 4 గోకులాలు, గృహ నిర్మాణ శాఖ ద్వారా 19 ఇళ్లు, నీటితొట్టెలు నిర్మించారు. ఉపాధి హామీ పథకం కింద రైతుల కోసం 49 ఫీడర్ ఛానల్స్‌ను అభివృద్ధి చేయడంతో పాటు, రెండు మైనర్ కాలువల పునరుద్ధరణ, మూడు కమ్యూనిటీ చెక్ డ్యామ్‌ల మరమ్మతులు కూడా పూర్తి చేశారు. ఇచ్చిన హామీ మేరకు గ్రామస్థులు కోరిన ప్రతి పనిని చేపడుతూ, కొణిదెల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం తన ప్రకటనలో పేర్కొంది.

# అంబటి రాంబాబు, జక్కంపూడి రాజాలపై కేసు నమోదు

**- రాజమండ్రి నుంచి గుంటూరు వస్తూ కార్లతో ర్యాలీ**
**- తమ నోటీసులను ఉల్లంఘించారంటూ అంబటి, జక్కంపూడిలపై కేసు నమోదు**
**- కేసును విచారిస్తున్న రాజమండ్రి ప్రకాశ్ నగర్ సీఐ**

**అమరావతి – సూర్య వాస్తవం**

మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై మరో కేసు నమోదయింది. ఆయనతో పాటు రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పలువురు వైసీపీ నేతలపై కూడా రాజమండ్రి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు ఇచ్చిన నోటీసులను ధిక్కరించి భారీ ర్యాలీ నిర్వహించడంతో వివిధ సెక్షన్ల కింద కేసు ఫైల్ చేశారు. ఈ కేసును రాజమండ్రి ప్రకాశ్ నగర్ సీఐ బాజీలాల్ విచారణ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... 18 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న అంబటి రాంబాబు రెండు రోజుల క్రితం బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. ఈనెల 19న రాజమండ్రి నుంచి గుంటూరుకు బయలుదేరిన అంబటి రాంబాబుకు పోలీసులు సెక్షన్ 30 కింద నోటీసులు అందించారు. కార్లతో భారీ ఊరేగింపు నిర్వహించవద్దని, రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జిపై అధిక వాహనాలతో వెళ్లకూడదని నోటీసులో పేర్కొన్నారు. అయినప్పటికీ అంబటి, జక్కంపూడి రాజా తమ అనుచరులతో కలిసి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో వారిపై కేసులు నమోదయ్యాయి.


# సంపాదకీయం

## హిట్ అండ్ రన్ రాజకీయాల్లో ప్రతిపక్ష పార్టీలు

"నిజమైన ప్రతిపక్షం ప్రభుత్వానికి శత్రువు కాదు, ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీసే ఒక జాగృత శక్తి "ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు జరగడం, మెజారిటీ వచ్చిన వారు పాలించడం మాత్రమే కాదు. అధికార పక్షం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినప్పుడు కళ్ళెం వేసే ప్రతిపక్షం ఉండటం ఆ వ్యవస్థకు ప్రాణవాయువు వంటిది. కానీ, నేడు తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్షం అంటే కేవలం ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం అనే సంకుచిత అర్థానికి పరిమితమైపోయింది. క్షేత్రస్థాయిలో పోరాటాల కంటే, సోషల్ మీడియా వేదికగా సాగే ట్రోలింగ్ రాజకీయాలే రాజ్యమేలుతున్నాయి. ఒకప్పుడు ప్రతిపక్షం అంటే ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టించే వ్యవస్థ. అసెంబ్లీలో తార్కికమైన చర్చలు, బయట ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటాలు ఉండేవి. ఒక జీవో విడుదల చేయాలంటే ప్రభుత్వం పదిసార్లు ఆలోచించేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ప్రతిపక్షాలు తాము అధికారంలో లేమన్న విషయాన్ని జీర్ణించుకోలేక, ప్రజల కోసం పోరాడటం కంటే తమ ఉనికిని కాపాడుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. అధికార పక్షంపై వ్యతిరేకత పెంచితే చాలు, తదుపరి అధికారం తమకే దక్కుతుందనే ఒక రకమైన నెగటివ్ పాలిటిక్స్ భ్రమలో ప్రతిపక్షాలు ఉండిపోతున్నాయి. అభివృద్ధిలో లోపాలను ఎత్తిచూపడం కంటే, వ్యక్తిగత విమర్శలు, అసత్య ప్రచారాల ద్వారా ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడమే ఏకైక అజెండాగా మారిపోయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ వాతావరణం ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రశ్నిస్తోంది. గత ఎన్నికల్లో సుమారు 40 శాతం ఓటు బ్యాంకును, కోటి మందికి పైగా ప్రజల మద్దతును పొందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, కేవలం ప్రతిపక్ష హోదా అనే సాంకేతిక కారణాన్ని సాకుగా చూపి సభకు దూరం కావడం ఆ ఓటర్లను వంచించడమే అవుతుంది. ప్రజాస్వామ్యంలో సంఖ్య కంటే గొంతుక ముఖ్యం. పది మంది ఎమ్మెల్యేలు ఉన్నా, వారు సభలో తార్కికంగా మాట్లాడితే ప్రభుత్వం దిగిరాక తప్పదు. కానీ, వైసీపీ నాయకత్వం కేవలం తమపై వస్తున్న కేసుల నుండి రక్షణ పొందడానికో లేదా తమ సొంత రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికో పరిమితమవుతోంది. తమ ఐదేళ్ల పాలనలో జరిగిన తప్పిదాలను సమీక్షించుకుని ప్రజల వద్దకు వెళ్లాల్సింది పోయి, అధికార పక్షం మమ్మల్ని ఇబ్బంది పెడుతోంది అనే విక్టిమ్ కార్డ్ వేసుకోవడం వల్ల ప్రజల్లో సానుభూతి కంటే అసహనమే ఎక్కువగా కనిపిస్తోంది. ప్రస్తుతం వైసీపీ చేస్తున్న పోరాటాలన్నీ ఎక్కువగా కేసుల చుట్టూ, పార్టీ నేతల రక్షణ చుట్టూనే తిరుగుతున్నాయి. సూపర్ సిక్స్ హామీల అమలు , ప్రభుత్వ వైఫల్యాల మీద నిర్మాణాత్మక విమర్శలు చేయడం కంటే, సోషల్ మీడియాలో బురద చల్లడం పైనే ఆ పార్టీ యంత్రాంగం ఎక్కువ దృష్టి పెడుతోంది. రాజకీయం అంటే అధికారం కోసం చేసే ఆరాటం మాత్రమే కాదు, అధికారం లేనప్పుడు ప్రజల కోసం చేసే పోరాటం అన్న సూత్రాన్ని విస్మరించి, కేవలం డిజిటల్ వేదికలకే పరిమితం కావడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ నీరసించిపోతోంది. అసెంబ్లీ అనేది ప్రజా సమస్యల చర్చా వేదిక, అక్కడ గొంతు వినిపించకపోతే ప్రతిపక్షంగా తన ఉనికిని కోల్పోయినట్టే అవుతుంది.మరోవైపు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంటులో బేషరతుగా మద్దతు ఇస్తూ, రాష్ట్రంలో అదే పార్టీ భాగస్వామిగా ఉన్న కూటమి ప్రభుత్వంపై పోరాడుతున్నామని చెప్పడం ప్రజల్లో తీవ్ర అయోమయానికి దారితీస్తోంది. ఈ ద్వంద్వ వైఖరి పరోక్షంగా అధికార పక్షానికే సహకరించడమే అవుతుంది. ఢిల్లీలో దోస్తీ, గల్లీలో కుస్తీ అన్నట్లుగా సాగుతున్న ఈ రాజకీయం ఆ పార్టీ విశ్వసనీయతను దెబ్బతీస్తోంది. నాయకుడి బలం గెలిచినప్పుడు కాదు, ఓడిపోయినప్పుడు ఎలా నిలబడ్డాడు అనే దానిపైనే ఆధారపడి ఉంటుంది..మరోవైపు, అధికార పక్షాన్ని విమర్శించే క్రమంలో వైసీపీ అనుసరిస్తున్న తీరు అత్యంత వివాదాస్పదంగా మారుతోంది. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చలు జరపాల్సింది పోయి, ముఖ్యమంత్రిని, మంత్రులను , వారి కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా దూషించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూడటం అప్రజాస్వామికం. ఇటువంటి చర్యలు రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలను సృష్టించడమే కాకుండా, కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయంగా పబ్బం గడుపుకోవాలనే వ్యూహాన్ని బయటపెడుతున్నాయి. విమర్శలు విధానాల మీద ఉండాలి కానీ, వ్యక్తుల మీద కాదు అనే కనీస రాజకీయ ధర్మాన్ని విస్మరించి, బూతు పురాణాలతో రాజకీయ కలుషితం చేయడం వల్ల ప్రజల్లో అసహనం పెరుగుతోంది. దీన్ని వైసీపీ గుర్తించడం లేదు.తెలంగాణ రాజకీయ యవనికపై ఒకప్పుడు సింహగర్జన చేసిన గులాబీ దళం, నేడు ప్రతిపక్ష పాత్రను పోషించడంలో పూర్తిగా వెనుకబడిపోయింది. మేము ఇంకా సమర్థవంతమైన ప్రతిపక్షంగా అవతరించలేదు అని ఆ పార్టీ కీలక నేత జగదీష్ రెడ్డి స్వయంగా అంగీకరించడం వారి దైన్యస్థితికి అద్దం పడుతోంది. పదేళ్ల పాటు పరిపాలించిన అనుభవం ఉన్న పార్టీ, ప్రజా సమస్యలపై పదునైన బాణాలను సంధించాల్సింది పోయి, ఇంకా బాధ్యతారాహిత్యంతో కాలం గడుపుతోంది. ప్రజలు మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టింది కేవలం ఫామ్ హౌస్‌లకే పరిమితం కావడానికి కాదు, అసెంబ్లీలో ప్రజా గొంతుకగా నిలవడానికి అని ఇప్పటికీ గుర్తించలేకపోతున్నరా?. బీఆర్ఎస్ ప్రస్తుతం అనుసరిస్తున్న తీరు క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడం కంటే, సోషల్ మీడియా వేదికగా అబద్ధాలను వందసార్లు ప్రచారం చేసి నిజం చేయాలనే వ్యూహంపైనే ఎక్కువగా ఆధారపడుతున్నట్లుగా కనిపిస్తోంది. ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తుందని ఆశించడం రాజకీయాల్లో సహజమే, కానీ ఆ వ్యతిరేకతను తమ వైపు తిప్పుకునే విశ్వసనీయత ను వారు కోల్పోతున్నారు.రాజకీయాలు అంటే కేవలం అధికార మార్పిడి కోసం చేసే కుతంత్రాలు కాకూడదు. అవి ప్రజా సేవ కోసం చేసే యజ్ఞం కావాలి. అప్పుడే తెలుగు రాష్ట్రాల కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. తెలుగు రాష్ట్రాలకు ఇప్పుడు కావాల్సింది కేవలం విమర్శించే ప్రతిపక్షం కాదు, పరిష్కారాలను చూపే ప్రతిపక్షం. ప్రభుత్వం చేసే ప్రతి పనిని వ్యతిరేకించడం కాకుండా, అభివృద్ధి పనుల్లో లోపాలను వేలెత్తి చూపిస్తూ, దానికి మెరుగైన ప్రత్యామ్నాయాలను సూచించగలిగే మేధోశక్తి ప్రతిపక్షాలకు ఉండాలి. అసెంబ్లీని గౌరవించడం, సభా మర్యాదలను పాటించడం, ప్రజా సమస్యలపై లోతైన అధ్యయనం చేయడం ద్వారా మాత్రమే ప్రతిపక్షాలు ప్రజల మద్దతును తిరిగి పొందగలవు. రాజకీయం అంటే కేవలం ఎన్నికల మేనేజ్‌మెంట్ కాదు, అది ప్రజల జీవితాలను మార్చే ఒక గొప్ప సాధనం. ఈ నిజాన్ని గుర్తించి ప్రతిపక్షాలు తమ వైఖరిని మార్చుకోకపోతే, భవిష్యత్తులో వారు ప్రజల నుండి మరింత దూరం కావడమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడే అవకాశం ఉంది. సమర్థవంతమైన ప్రతిపక్షం లేని రాష్ట్రం దిక్సూచి లేని నావ లాంటిది, కాబట్టి తెలుగు రాష్ట్రాల ప్రతిపక్షాలు తమ అస్తిత్వ పోరాటాన్ని పక్కన పెట్టి ప్రజా హితం కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది. లేకపోతే.. ఓటములకు కారణాలు చెప్పుకోవడానికి అలవాటు పడాల్సిందే.

## ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ (1888-1958)



మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ తల్లి ఆలియా, తండ్రి మౌలానా ఖైరుద్దీన్. ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో మక్కా వెళ్ళి స్థిరపడిన మౌల్వీ ఖైరుద్దీన్ 1890 లో తిరిగి బెంగాల్ వచ్చారు. మౌలానా ఆజాద్ తల్లితండ్రులు మక్కాలో ఉన్నప్పుడు 1888 నవంబరు 11న మక్కాలో అబుల్ కలాం ఆజాద్ జన్మించారు. ఆజాద్ అసలు పేరు అబుల్ కలాం మొహిద్దీన్ ఖైరుద్దీన్. చిన్ననాటనే అరబిక్, పర్షియన్, టర్కిష్, ఉర్దూ భాషలలో ఆజాద్ మంచి పాండిత్యం సంపాదించారు. ఆయన తన 12వ ఏట 'నైరంగ్-ఎ-ఆలం' పత్రికను వెలువరించారు. ఆయన 13వ ఏటన అద్భుత సాహిత్య విమర్శను సృజియించి 'విద్యాగని, సలక్షణ శోభితుడు, మహాకవి, సాటిలేని విద్వాంసుడు'గా ప్రశంసలను అందుకున్నారు. 1904లో జరిగిన అఖిల భారత ముస్లిం విద్యాసదస్సులో, అఖిల భారత ముస్లిం పత్రికా సంపాదకుల సమావేశాల్లో పాల్గొనటంతో మౌలానా ఆజాద్ ప్రజా జీవితంలో ప్రవేశించారు. తొలుత ముస్లిం లీగ్ ఆలోచనలతో బయలుదేరిన ఆయన పరాయి పాలనకు స్వస్తి పలకాలంటే సాయుధ పోరాటమే శరణ్యమని భావించి పలు విప్లవ సంఘాలను ఏర్పాటు చేశారు. 1920 జనవరిలో మహాత్మాగాంధీని కలుసుకున్నాక తన విప్లవ బాటను వీడి అహింసా మార్గం చేపట్టారు. ఖిలాఫత్-సహాయనిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు. అబుల్ కలాం పలు గ్రంథాలను రాసి ప్రచురించి మహాకవిగా, పండితునిగా, అద్భుత మేథాశక్తిగల ధార్మికవేత్తగా ఎనలేని ఖ్యాతిని ఆర్జించారు. జాతీయోద్యమం దిశగా ప్రజలను చైతన్యవంతుల్ని చేసేందుకు 'అల్ హిలాల్', 'అల్ బలాగ్' లాంటి ఉర్దూ పత్రికలను వెలువరించారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని కలవరపెట్టిన ఈ పత్రికలు పలుమార్లు నిషేధానికి గురయ్యాయి. ఈ ఉద్యమాల సందర్భంగా ఆరంభమైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జైలు శిక్షల జీవితం పదేండ్ల ఏడు మాసాల పాటు దేశంలోని వివిధ జైళ్ళలో సాగింది. 1923లో ఢిల్లీలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలకు 35 సంవత్సరాల వయస్సులో మౌలానా ఆజాద్ అధ్యక్షత చేపట్టారు. 1927లో కాంగ్రెస్-ముస్లిం లీగ్‌ల మధ్య ఏర్పడిన సయోధ్యకు మౌలానా తోడ్పడ్డారు. 1939లో మరోసారి కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టి 1948లో స్వాతంత్ర్యం లభించేంత వరకు ఆ పదవిని నిర్వహించిన మౌలానా ఆజాద్ చరిత్ర సృష్టించారు. చివరివరకు ఆయన వేర్పాటువాదాన్ని వ్యతిరేకించారు. హిందూ-ముస్లింల మధ్య ఐక్యత కోసం తీవ్రంగా కృషి చేస్తున్న మౌలానా 'స్వరాజ్యం' సాధన కంటే ఈ దేశంలోని హిందూ-ముస్లింల ఐక్యతను సాధించడం అత్యంత ప్రధానమని ప్రకటించారు.

స్వతంత్ర భారతదేశంలో గాంధీజీ ఒత్తిడి మీద 1947 జనవరి 15న ఆయన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. విద్యాశాఖ మంత్రిగా విలక్షణమైన విద్యా ప్రణాళికలను అమలుచేశారు. ఈనాడు ఆగ్రగామిగా వెలుగొందుతున్న అకడమిక్-సాంకేతిక విద్యా సంస్థలకు మౌలానా ఆజాద్ పునాదులు వేశారు. అటు స్వాతంత్ర్యోద్యమంలో, ఇటు స్వతంత్ర భారతదేశంలో విశిష్ట పాత్రలను నిర్వహించి, జీవిత చరమాంకం వరకు హిందూ-ముస్లింల ఐక్యతను ప్రగాఢంగా వాంఛిస్తూ సాగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1958 ఫిబ్రవరి 22న కన్నుమూశారు.

**( సయ్యద్ నశీర్ అహమ్మద్ 2014 లో వెలువరించిన "చరితార్థులు" గ్రంథం నుండి)**

# కొత్త నేతలను వెతికే పనిలో కాంగ్రెస్

**హైదరాబాద్- సూర్య వాస్తవం :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత నుంచి వరుసగా సాధిస్తున్న రాజకీయ విజయాలు, పాలనాపరమైన సంస్కరణలపై కాంగ్రెస్ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఉపఎన్నికలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఏఐసీసీ అగ్రనాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మంత్రుల బృందం గురువారం ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపట్టబోయే భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగావచ్చే అసెంబ్లీ ఎన్నికలపై కూడా ఫోకస్ పెట్టినట్టు స్పష్టం చేసింది. పదివేల కంటే ఎక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయిన వారిని ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించాలని ఆదేశించారు. తెలంగాణలో గత రెండేళ్లలో పార్టీ సాధిస్తున్న పురోగతిని సమీక్షించడానికి ముఖ్యమంత్రి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడిని ఢిల్లీకి పిలిపించిన అధిష్ఠానం, దాదాపు రెండు గంటలపాటు లోతైన చర్చలు జరిపింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక మొదలు కొని ఇటీవల ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికల వరకు కాంగ్రెస్ సాధించిన ఫలితాల పట్ల మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుమారు 80 శాతం మంది ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఆస్వాదిస్తున్నారని, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే దానికి నిదర్శనమని ఖర్గే కొనియాడారు. ఇప్పటి వరకు అన్ని సానుకూలంగా సాగాయని, భవిష్యత్‌లో కూడా ఇదే పట్టుదలతో మంచి ఫలితాలు సాధించాలని నాయకత్వానికి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలోనే మంత్రులు తమ శాఖల పనితీరును, అమలు చేస్తున్న కీలక పథకాలను అధిష్ఠానానికి వివరించారు. సమ్మక్క సారలమ్మ జాతరను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించిన తీరును మంత్రి సీతక్క వివరించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, వరి ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నివేదిక ఇచ్చారు. పేదలకు ఇళ్ల నిర్మాణం, భూభారతి కార్యక్రమం ద్వారా చేపట్టిన భూసర్వే వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పామాయిల్ తోటల పెంపకం, దాని వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. గిగ్ వర్కర్స్ కోసం ప్రభుత్వం తీసుకురాబోతున్న కొత్త విధానం గురించి మంత్రి వివేక్ వివరించగా, ఈ చట్టాన్ని వీలైనంత త్వరగా తీసుకురావాలని రాహుల్ సూచించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమైన సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణపై రాహుల్ గాంధీ ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ఈ జాతర చరిత్ర, ప్రభుత్వం అక్కడ చేపట్టిన కొత్త నిర్మాణాల గురించి తెలుసుకున్న ఆయన, సమ్మక్క-సారలమ్మపై జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా ఒక సినిమా తీస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. జాత విజయవంతం కావడంపై అభినందిస్తూ తనను కూడా ఆహ్వానించి ఉంటే వచ్చే వాళ్లమని అన్నారు. పాలనతో పాటు పార్టీ అంతర్గత వ్యవహారాలపై కూడా ఢిల్లీ వేదికగా చర్చ జరిగింది. ఇటీవల ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై విమర్శలు చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశంపై అధిష్ఠానం ఆరా తీసింది. త్వరలోనే ఆయనను ఢిల్లీకి పిలిపించి మాట్లాడతామని అగ్రనేతలు అన్నట్టు తెలుస్తోంది. అలాగే రాజ్యసభ ఎన్నికల అంశంపై మరో రెండు రోజుల్లో ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్‌తో విడిగా చర్చించనున్నారు. పార్టీని బలోపేతం చేసే క్రమంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో పదివేల కంటే ఎక్కువ ఓట్ల తేడాతో ఓడి పోయిన నియోజక వర్గాల్లో ఇన్‌ఛార్జులను మార్చాలని హైకమాండ్ ఆదేశించింది. మరోవైపు కరీంనగర్ కార్పొరేషన్ ఫలితాల విషయంలో మాత్రం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆ స్థానాన్ని ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదని రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ ప్రశ్నించగా, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఇచ్చిన వివరణ పట్ల వారు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. రాష్ట్ర మంత్రివర్గమంతా ఢిల్లీ పర్యటనకు వెళ్లడంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. ఫామ్‌హౌస్ నుంచి పాలన చేయడం తప్పని, జాతీయ పార్టీ నాయకత్వానికి కలవడం ఎలా తప్పు అవుతుందని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఢిల్లీలో పార్టీ కార్యాలయం ఎందుకు నిర్మించిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీల్లో అత్యధికం ఇప్పటికే అమలు చేస్తున్నామని, కేసీఆర్‌లా తాము ప్రజలను వదిలేసి పోయే రకం కాదని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా మార్చి రెండో వారానికిల్లా నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. మిగిలిన పీసీసీ కార్యవర్గ పోస్టులు, జిల్లా, బ్లాక్ కమిటీలను కూడా అదే గడువులోగా భర్తీ చేస్తామని మహేష్ కుమారు గౌడ్ వెల్లడించారు. ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో పని చేయడం వల్లే స్థానిక సంస్థల్లో మంచి ఫలితాలు వచ్చాయని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ వివరించారు.

# జెండాలు మోసిన వారికే అగ్రతాంబులం

**కాకినాడ - సూర్య వాస్తవం :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడానికి పార్టీ సభ్యత్వాలకు శ్రీకారం చుట్టారు. పార్టీ సభ్యత్వాల నమోదుతో జనసేన గ్రౌండ్ లెవెల్లో మరింత బలోపేతం అవుతుందని ఆయన నమ్ముతున్నారు. పార్టీ సభ్యత్వాలు తీసుకున్న వారు జనసేన విజయాలకు పనిచేస్తారన్న విశ్వాసంతో ఉన్నారు. పల్లెలు, పట్టణాల్లో జనసేన క్యాడర్ పెరిగేందుకు ఇది ఉపయోగపడుతుంది. అందుకే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు జనసేన సభ్యత్వాల నమోదును ప్రారంభించారు. ఇప్పటికే జనసేనకు కార్యకర్తల బలం ఉంది. అభిమానుల బలం కూడా జనసేన సొంతం. ఇక సామాజికవర్గం అండదండలు ఎటూ ఉన్నాయి. అదనంగా క్యాడర్ ను పెంచుకునేందుకు పవన్ సభ్యత్వ నమోదు ప్రారంభించారు.స్థానిక సంస్థల ఎన్నికలతో జనసేన రాష్ట్రంలో బలపడాలని చూస్తుంది. శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించాలంటే స్థానిక నాయకత్వం బలంగా ఉంటేనే అది సాధ్యమవుతుంది. దీంతో పాటు జనసేనలో ఇప్పటి వరకూ పదవులు దక్కలేదని చాలా మంది నిరాశలో ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన వారిని ఎంపిక చేయడమే ధ్యేయంగా పనిచేయాలని, సుదీర్ఘ కాలం పార్టీలో వారి కున్న హిస్టరీని చూసి ఎంపిక చేయాలని ఇప్పటికే ఎమ్మెల్యేలకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. పార్టీ కోసం ఆర్థికంగా నష్టపోయిన వారు కూడా ఉన్నారు. 2014 నుంచి పార్టీలోనే ఉంటున్న వారిని గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిసింది.జనసేన ద్వితీయ శ్రేణి నేతల్లో అసంతృప్తి ఉందని జనసేనాని కూడా గుర్తించారు. నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసినప్పటికీ కూటమిలో భాగస్వామిగా ఉన్నందున అందరికీ న్యాయం చేయలేకపోయామని పవన్ కల్యాణ్ చెబుతున్నారు. కానీ పదవి రాని వారు మాత్రం తమకు జనసేనలో గుర్తింపు లేదని బాధపడుతున్నారు. అందుకోసమే ఇకపై ఒరిజినల్ జనసైనికులకు, వీరమహిళలకు నియామకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. ఇకపై ఏ పోస్టు భర్తీ అయినా నామినేటెడ్ పోస్టులను ద్వితీయ శ్రేణి నేతల్లో బాగా కష్టపడిన వారిని గుర్తించి, పార్టీ జెండా మోసే వారికే ప్రయారిటీ ఇచ్చేలా పవన్ కల్యాణ్ ప్లాన్ చేశారు. త్వరలోనే అది అమలులోకి తీసుకురానున్నారు. ఇకపై జెండా మోసిన వారికే జై కొట్టనున్నారు.

# శ్రీ మేధా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థుల మేధస్సు

### - విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసే సైన్స్ ఫెయిర్



**సింహాద్రిపురం – సూర్య వాస్తవం :** సింహాద్రిపురంలోని శ్రీ మేధా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు శనివారం నాడు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు తమ మేధస్సుతో తిర్చిదిద్ది ప్రధర్శించిన విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలు పలువురి ప్రశంసలు పొందాయి ఇతర స్కూల్ లోని విద్యార్థిని విద్యార్థులు మండల ప్రముఖులు ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించి ముమ్ముందు ఆ నైపుణ్యం సమాజానికి తోడ్పడేలా కృషి చేయాలన్నారు. ఇలాగే తమ విద్యార్థులు ప్రతిభను చాటి ముందుకు నడవాలని ఆకాంక్షించారు. విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

# లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై విస్తృత అవగాహన అవసరం

### - ఆర్డీవో శ్రీనివాస్



**పామిడి– సూర్య వాస్తవం :** ఆర్డీవో కార్యాలయం గుంతకల్లులో డివిజన్ స్థాయి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ విశృత స్తాయి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం 10.30 గంటలకు ఆర్డీవో ఆఫీస్ గుంతకల్లులో ఆర్‌డిఓ ఛాంబర్‌లో లింగ నిర్ధారణ కమిటీ సలహా సమీక్షా సమావేశం ఆర్డిఓ ఏబివిఎస్ బి.శ్రీనివాస్ అధ్యక్షతన డివిజన్ స్థాయి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కమిటీ సలహా సంఘం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. డికాయి ఆపరేషన్లు క్రమం తప్పకుండా చేయాలి, ఆడ పిల్లల నిష్పత్తి తక్కు వగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంత ప్రజలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్కానింగ్ కేంద్రములను ఆకస్మికంగా తనిఖీలు చేసి వారి కేంద్రంలో ఉన్న రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని పి.సి.పి. ఎన్.డి.టి. చట్టం 1994 మరియు నిబంధనలు, క్రింద స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులకు కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. డిపిఎమ్ఓ డాక్టర్స్ శ్రీనివాస్ మాట్లాడుతూ అవగాహన కార్యక్రమం విస్తృతంగా చేయాలని గ్రామ స్థాయిలో ఆడపిల్లలు గల తల్లిదండ్రులను ఇద్దరికీ అవగాహన చేయాలని తెలిపారు. ఐసిడిఎస్ పిడి అరుణకుమారి మాట్లాడుతూ స్కూల్ డ్రపౌట్స్ రాపోర్ట్స్ పిల్లల మీద దృష్టి సారించాలని అలాగే యుక్త వయసు పిల్లలకు బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేడియాల జిస్ట్ డాక్టర్ పవన్, గైనకాలజిస్ట్ డాక్టర్ సుజాత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గంగాధర్, అరుణ, సిడిపిఓ లు ఉరవకొండ శ్రీదేవి, గుత్తి ఎల్లమ్మ, తాడిపత్రి సజిద బేగం, అంగన్వాడి సూపర్వైజర్లు, మున్సిపల్ కార్యాలయం నుండి మోహన్, మెప్మా, డిప్యూటీ హాల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, వేణుగోపాల్ మహిళా పోలీస్ పాల్గొన్నారు.

# దొంగతనాల నివారణకు అవగాహన, ముందు జాగ్రత్త చాలా ముఖ్యం

### - అర్బన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



**పులివెందుల – సూర్య వాస్తవం :** దొంగతనాల నివారణకు అవగాహన, ముందుజాగ్రత్త చాలా ముఖ్యం అని పులివెందుల అర్బన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్ ఆదేశాల మేరకు పులివెందుల అర్బన్ సీఐ చూచనలతో ఎస్సై మధుసూదన్ రెడ్డి పులివెందుల పార్నపల్లి బస్టాండ్ కడప బస్టాండ్ నందు ప్రయాణం చేస్తున్నటువంటి ప్రజలకు దొంగతనాల గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రయాణికులతో ఎస్ఐ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇళ్లు, వాహనాలు, వ్యక్తిగత వస్తువులను సురక్షితంగా ఉంచుకోవడం, అనుమానిత వ్యక్తులపై నిఘా ఉంచడం, సాంకేతికతను ఉపయోగించడం (సిసిటివి/లాక్‌లు) ద్వారా దొంగతనాలను అరికట్టవచ్చు. తాళం వేసిన ఇళ్లపై దొంగల కన్ను ఎక్కువగా ఉంటుంది, కాబట్టి జాగ్రత్త అవసరం అని, మీరు ఊరికి వెళ్లేటప్పుడు తాళం వేసినట్లు బయటకు తెలియకుండా చూడండి. విలువైన వస్తువులను సురక్షితమైన ప్రదేశాల్లో ఉంచండి, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పలు సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో ప్రయాణికులు ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్వాస ఆగితే మనిషి చస్తాడు..

# భాష ఆగితే జాతి చస్తుంది

### - మాతృభాష తెలుగును రక్షించుకోవడం మనందరి బాధ్యత
### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె – సూర్య వాస్తవం:** శ్వాస, భాష ఒకటే. శ్వాస ఆగితే మనిషి చస్తాడు. భాష ఆగితే జాతి చస్తుందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శనివారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ట్రిపుల్ ఐటీలో తెలుగు ప్రొఫెసర్ గా పని చేస్తున్న సుధా మేడం ను, వేంపల్లి బాలికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న శశికళ, ఉషారాణిలను, వేంపల్లి ఉర్దూ హైస్కూల్లో తెలుగు టీచర్‌గా పనిచేస్తున్న శ్రీలక్ష్మిని, పాములూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో తెలుగు టీచరుగా పనిచేస్తున్న శ్రీనివాసులును శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మనుషుల మధ్య అనుబంధాలను పెంచడంలో మాతృభాష ప్రముఖ పాత్ర వహిస్తుంది అన్నారు. మాతృభాష తల్లిపాలతో సమానం కాగా ఇతర భాషలు పోతపాలతో సమానం అన్నారు. మాతృభాష కోసం ఒక దేశమే ఆవిర్భవించింది. అదే బంగ్లాదేశ్. ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృభాషా దినంగా ఐక్యరాజ్యసమితికి చెందిన యునెస్కో 1999 లో ప్రకటించిందని తులసిరెడ్డి వివరించారు. మహాత్ముడు, రవీంద్రుడు, అబ్దుల్ కలాం, అంబేద్కర్ తదితర పెద్దలందరూ ప్రాథమిక విద్యను మాతృభాషలోనే బోధించాలని చెప్పారు. విద్యా హక్కు చట్టం, నూతన జాతీయ విద్యా విధానం, భారత రాజ్యాంగంలో 350 ఏ అధికరణం కూడా అలాగే చెప్పాయి .మాతృభాషలో ఒక విద్యార్థి గంటలో నేర్చుకుంటే పరాయి భాషలో నాలుగు గంటలు పడుతుందని మనో విశ్లేషకులు చెబుతున్నారు. తెలుగు భాష ప్రపంచంలో ఎక్కువ మంది మాట్లాడే భాషల్లో ఏడవది.2500 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానం కలిగిన భాష.దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు ప్రస్తుతించారు. మధురమైన భాష.ఇది తెలుగువారి వారసత్వపు ఆస్తి.కానీ ప్రపంచీకరణ నేపథ్యంలో పరాయి భాషకు కిరాయి మనుషులుగా మారిపోయి తెలుగు వద్దు – ఇంగ్లీష్ ముద్దు అంటున్నాము. ప్రభుత్వం కూడా తెలుగుపట్ల చులకన భావం ప్రదర్శిస్తోంది.పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ వైకాపా ప్రభుత్వం జీవో 85 జారీ చేయడం ఒక చారిత్రిక తప్పిదం.ఆ జీవోను తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కొనసాగించడం మరింత శోచనీయం. తెలుగు భాష మన అందరి వారసత్వపు ఆస్తి. దీనిని కాపాడుకోవడం మనందరి బాధ్యత.జీవో 85ను రద్దు చేయాలని, ప్రాథమిక విద్యలో అటు ప్రభుత్వ పాఠశాలల్లో, ఇటు ప్రైవేట్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని, తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉన్నత విద్యా ప్రవే శాలలో, ఉద్యోగాల విషయంలో రెండు శాతం అదనపు మార్కు లు కలపాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు నర్రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి,తులసి రెడ్డి సతీమణి నర్రె డ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ,బద్రీనాథ్, రాఘవయ్య , శేఖర్, వేమయ్య రవి తదితరులు పాల్గొన్నారు .



# పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ముఖ్య లక్ష్యం

### - స్వచ్ఛ రతాన్ని ప్రారంభించిన ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో

**పామిడి – సూర్య వాస్తవం :** పామిడి పంచాయతీ ఆఫీసు నందు స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో అశ్వత్థ నాయుడు వారు మాట్లాడుతూ , 3వ శనివారం "జీరో వెస్ట్ లిట్టర్ ఫ్రీ గవర్నెన్స్" అను థీమ్ క్రింద అవగాహన కార్యక్రమము





నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా ప్రతి ఇంటిలో రెండు డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకోవడం, పబ్లిక్ ప్రదేశాలలో చెత్త వేయకూడదని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి 'స్వచ్ఛ రథం' ద్వారా ఇంటిలో నిల్వ ఉంచిన డ్రై వెస్ట్ (ప్లాస్టిక్, పేపర్ మొదలైనవి) ఇవ్వడం ద్వారా బియ్యం, పప్పులు, నిత్యావసర వస్తువులు వంటి సామాన్లు అందజేయు కార్యక్రమంలో ఫేజ్–2లో భాగంగా పామిడి మండలంలో 'స్వచ్ఛ రథం' వాహనాన్ని పామిడి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రారంభించారు.

# ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

### -ప్రత్యేక అలంకారంలో వీరాంజనేయ స్వామి



**సింహాద్రిపురం – సూర్య వాస్తవం :** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాఘ మాసం సందర్భంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వా హకులు మాట్లాడుతూ ప్రతి శనివారం మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయా నికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగు తుందన్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, చెన్నకేశవరెడ్డి



**పామిడి– సూర్య వాస్తవం :** పామిడి జెపి ఫంక్షన్ హాల్‌లో నిమ్మకాయల శీన, కుమారుడు వివాహనీకీ వారి పిలుపుమేరకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వై.వెంకట రామిరెడ్డి అనంతపురం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి, పామిడి, గుత్తి, వైఎస్ఆర్సిపి టౌన్ కన్వీనర్ల, నాగూర్ ఈశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ఎంపీపీ భర్త గోవర్ధన్ రెడ్డి, కాకర్ల నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి, పామిడి సూరి, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మీసాల రామకృష్ణ, మనోహర్ రెడ్డి, పామిడి టౌన్ ఉపాధ్యక్షులు, తుల్లా భాయ్, సల్లుద్దీన్, మహేష్ రెడ్డి, పామిడి ప్రధాన కార్యదర్శి, మండల సుధాకర,విభూది కాశీం, బాలకృష్ణ, సర్పంచులు, నారాయణస్వామి, నరసింహ, బోర్ల పుల్లయ్య, కత్తిరిమల,మాజీ సర్పంచ్ సుధాకర్, నాగేష్ యాదవ్, శివ యాదవ్, అనంపల్లి సత్తి, చిన్న రెడ్డి, బోయ నల్లప్ప,పట్టణం మరియు మండల వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ముస్లింలకు ఇచ్చిన వాగ్దానాలపై

# కూటమి ప్రభుత్వం ఆత్మ విమర్శ చేసుకోవాలి

**- బాకే హబీబుల్లా, అనంతపురం వైసీపీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు**



**అనంతపురం - సూర్య వాస్తవం:** ఎన్నికల సమయంలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఈ విషయంలో కూటమి నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు బాకే హబీబుల్లా డిమాండ్ చేశారు. ఎన్నికల సభల్లో మరియు ప్రజా గళం మేనిఫెస్టో నందు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి, కేవలం కొన్నింటిని మాత్రమే మొక్కుబడిగా బడ్జెట్ కేటాయింపుల్లో ఇవ్వడం అన్నీ వాగ్దానాలను అమలు చేసేశామని ప్రగల్భాలు పలకడం ముస్లింలను మోసం చేయడమేనని ఆయన విమర్శించారు.?రాష్ట్రంలో ఉన్న వేల కోట్ల విలువైన వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడుతామని చెప్పిన కూటమి నాయకులు, నేడు ఆ భూములను ప్రభుత్వమే ఏకపక్షంగా అన్యాక్రాంతానికి ప్రభుత్వమే ప్రయత్నించడం దుర్మార్గం.

- రాష్ట్రంలోని ప్రధాన పట్టణాల్లో ఈద్గాలు, ఖబరస్థాన్‌లకు భూములు కేటాయిస్తామని 'ప్రజాగళం' మేనిఫెస్టోలో హామీ ఇచ్చి. ఇప్పుడు రాష్ట్రంలో వందల ఏళ్ల చరిత్ర కలిగిన పవిత్ర ఖబరస్థాన్, అంజుమన్ భూములను అన్యాక్రాంతం చేయుటకు చూడటం ముస్లిం సమాజం గమనిస్తున్నది. రాష్ట్రం నుండి హజ్ యాత్రకు వెళ్లే ప్రతి యాత్రికుడికి రూ. 1 లక్ష ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం విజయవాడ నుండి వెళ్లే వారికి మాత్రమే ఇది వర్తిస్తుందని నిబంధనలు మార్చడం అన్యాయం. రాయలసీమ జిల్లాల నుండి వేల సంఖ్యలో యాత్రికులు తమకు దగ్గరగా ఉన్న హైదరాబాద్, బెంగళూరు ఎయిర్‌పోర్టుల నుండి వెళు_ంటారు. వారందరికీ ఈ సాయాన్ని నిరాకరించడం ద్వారా ప్రభుత్వం హాజీలకు మొండిచేయి చూపింది. ముస్లిం మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని నమ్మబలికి, నేడు ఆ హామీని అటకెక్కించడం ముస్లిం సమాజం గమనిస్తూనే ఉంది. కూటమి ప్రభుత్వం తక్షణమే తన ద్వంద్వ వైఖరిని వీడాలని హబీబుల్లా డిమాండ్ చేశారు. 'ప్రజాగళం' మేనిఫెస్టోలో ఎన్నికల సభలలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేయాలని, ముఖ్యంగా వక్ఫ్ బోర్డు భూములను, పవిత్ర ఖబరస్థాన్ ఆస్తులను తక్షణమే రక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శ్రీ వృషభలేశ్వర స్వామి దేవస్థానంలో ఫీల్డ్ టెండర్ బహిరంగ వేలం

**- కార్యనిర్వహణాధికారి సుభాష్**



**వేంపల్లె - సూర్య వాస్తవం :** శ్రీ వృషభ చలేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలకు పూలమాలలు సప్లై చేయి హక్కునకు, తలనీలాలు పోగు చేసుహక్కులకు( ఒక సంవత్సర కాలం అనగా01.03.2026 నుండి28.02.2027 వరకు) శనివారం ఉదయం 10 గంటలకు షీల్డ్ టెండర్లు, బహిరంగ వేలమునిర్వహించగా, పూలమాలలు సప్లై చేయి హక్కు నకు నలుగురు టెండర్దారులు షీల్డ్ టెండర్లు వేయడం జరిగినది అని తెలిపారు. అందులో మిగిలిన ముగ్గురి కంటే కే. విజయకుమార్ కొండవాండ్లపల్లి, చక్రాయపేట మండలం వారు మొత్తము రూ. 810లకు టెండర్ షెడ్యూల్ నందుకోట్ చేసి, లోయస్టు టెండర్దారునిగా నిలిచారు. తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కునకు డిపాజిట్లు ఎవరు చెల్లించనందున వాయిదా వేయడం జరిగింది. సదరు టెండర్లు పర్యవేక్షణకు ప్రొద్దుటూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ దేవాదాయ శాఖ వారు హాజరయ్యారు. అదేవిధంగా దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ పి.వి.రమణ, పాలక మండలి సభ్యులు హాజరయ్యారని తెలిపారు.

## రంజాన్ మాసంలో మసీదుల దగ్గర పంచాయతీ సిబ్బంది శుభ్రత చేపట్టాలి

**వైసిపి కడప యువజన విభాగ ఉపాధ్యక్షులు రహమతుల్లా ఖాన్**




**వేంపల్లె -సూర్య వాస్తవం :** రంజాన్ మాసం ప్రారంభం అయినందున వేంపల్లి మండలంలో ఉన్నటువంటి అన్ని మసీదుల దగ్గర పంచాయతీ సిబ్బంది శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని , అదే విధంగా బ్లీచింగ్ పౌడర్ కూడా వేయాలని ఈవో నాగభూషణ్ రెడ్డిని రహమతుల్లా ఖాన్ కోరారు. ఈవో తక్షణమే స్పందించి తప్పకుండా పనులు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది,రహమతుల్లా ఖాన్ మాట్లాడుతూ వేంపల్లి మండలంలో మసీదుల దగ్గర ఉన్నటువంటి వీధి దీపాలు కూడా మరమ్మతులు చేయించాలని, ప్రతి సంవత్సరం ఇలాగే చేస్తారని ఖాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులుఖదురుల్ల, వైసిపి యువ నాయకులు రాహుల్, బాబా గౌస్‌లు పాల్గొన్నారు.


# కర్నూలు జిల్లా నూతన మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులకు దిశా నిర్దేశం

**- టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె క్రిష్ణమ్మ, డిసిఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్**




**కర్నూల్ -సూర్య వాస్తవం :** కర్నూల్ నగరంలో తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం కొత్తగా నియమితులైన నూతన మండల అధ్యక్షులకు, కార్యదర్శిలకు టిడిపి విధి విధానాలను గుడిసి కృష్ణమ్మ , సోమిశెట్టి వెంకటేశ్వర్లు , బుజ్జమ్మ, దేవేంద్రప్ప, చంద్రశేఖర్, జేమ్స్ మొదలైన వారితో కలిసి:-లి అధ్యక్ష కార్యదర్శులకు గ్రామీణ, పట్టణ స్థాయిలలో పార్టీని బలోపేతం చేయడానికి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నిరంతరం పని చేయాలని, గ్రామస్థాయిలో సభ్యత్వ నమోదు, వార్డు/మండల స్థాయి సమావేశాలు, ప్రజా సమస్యలపై పోరాటాలు, కూటమి ప్రభుత్వ పథకాల ప్రచారం ఈ కమిటీల ముఖ్య కార్యక్రమాలు. మండల, వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన, క్షేత్ర స్థాయిలో ప్రజలతో ఎలా మమేకం కావాలనే దానిపై అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం: ప్రభుత్వం చేపడుతున్న ప్రతి మంచి కార్యక్రమాన్ని ప్రజలకు నేరుగా వివరించడం, తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడం, కూటమి నాయకులతో కలిసి పనిచేయడం. పార్టీ బలోపేతం: గ్రామస్థాయిలో కమిటీల ఏర్పాటు, కొత్త సభ్యులను చేర్చుకోవడం (సభ్యత్వ నమోదు), క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్టం చేయడం. ప్రజా సమస్యలపై పోరాటం: మండల పరిధిలో ఉన్న స్థానిక సమస్యలపై అధి కారులతో మాట్లాడటం, అవసరమైతే ఆందోళన కార్యక్ర మాలు చేపట్టడం. సమావేశాలు: గ్రామ, మండల, వార్డు స్థాయిలలో (క్రమబద్ధమైన) సమీక్షా సమావేశాలను నిర్వహించి, కార్యకర్తలను ఉత్తేజపరచడం. కమిటీ వారు పార్టీ అగ్రనేత నారా లోకేష్ వంటి వారి సూచనలతో, స్థాని క పార్లమెంట్/అసెంబ్లీ నియోజకవర్గ నాయకత్వంతో కలిసి పనిచేయడం జరుగుతుందని ఈ శిక్షణా కార్యక్రమంలో తెలియజేశారు.

## బ్రీజా కారును ఢీకొన్న కెమికల్ ట్యాంకర్



**పులివెందుల -సూర్య వాస్తవం** :పులివెందుల పట్టణంలో శనివారం భారీ ప్రమాదం తప్పింది.స్థానిక రంగనాథ స్వామి ఆలయం సమీపంలో వేగంగా వచ్చిన ఒక కెమికల్ ట్యాంకర్, బ్రీజా వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి బ్రీజా కారు పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది.ట్రాఫిక్ పోలీసులు ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ట్రాఫిక్ సిఐ హాజీవల్లి తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు.ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, అక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. అతి వేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు.ట్యాంకర్ డ్రైవర్ అజాగ్రత్త వల్ల ఈ ఘటన జరిగిందా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు తదుపరి చర్యలు చేపట్టారు.

## కోర్టు ఏపీపీగా పరమేశ్వరరెడ్డి నియామకం




**పామిడి - సూర్య వాస్తవం:** గుంతకల్ నియోజకవర్గం పరిధిలోని గుత్తి పట్టణానికి చెందిన వెంకటరెడ్డి, మునెమ్మ దంపతుల కుమారుడు ప్రముఖ న్యాయవాది పరమేశ్వర రెడ్డి ఏపీపీ (అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్)గా ఎంపిక య్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు సీనియర్లు ఏపీపీ రేసులో ఉన్నప్పటికీ అదృష్టం అనేది పరమేశ్వరరెడ్డిని వరించింది. గుత్తి 6వ ఏ డీజే సెషన్స్ జడ్జి కోర్టులకు ఏపీపీగా వ్యవహరిస్తారు. ఇతనికి నెలకు 40 వేలు గౌరవ వేతనం ప్రభుత్వం నుండి లభిస్తుంది. ఏపీపీగా నియమితులైన పరమేశ్వరరెడ్డికి పలువురు న్యాయవాదులు అభినందనలు అందజేశారు. ఈ సందర్భంగా తల్లి పుట్టినిల్లు పామిడి మండలంలోని సొరకాయలపేట గ్రామం కావడంతో చూచుటకు వచ్చిన అతను శనివారం స్థానిక మండల తహసిల్దార్ షర్మిలను కలవడంతో రెవెన్యూ కార్యాలయం సిబ్బంది గౌరవప్రదంగా గుత్తి నూతన ఏపీపీ పరమేశ్వరరెడ్డిని తహసిల్దార్ షర్మిల, డిప్యూటీ తాసిల్దార్ రామకృష్ణ ఆర్ ఐ.గాయత్రి తదితర సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు

**- సీఐ.టి.నరసింహులు**



**వేంపల్లె -సూర్య వాస్తవం :** స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని సీఐ.టి. నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రతా చర్యలు చేపట్టి చెత్తను తొలగించారు. పోలీసు సిబ్బంది పాల్గొని పరిశుభ్రత ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఐ. నరసింహులు పేర్కొన్నారు. స్వచ్ఛతతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై.తిరుపాల్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం




**పామిడి -సూర్య వాస్తవం :** ఏపీ మోడల్ స్కూల్లో 2026- 27 విద్యా సంస్థలకు సంబంధించిన ఆరో తరగతి ప్రవేశం కొరకు ఈనెల 23 నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తు న్నట్లు ఏపీ పామిడి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 23 నుంచి మార్చి 31 వరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా చేసు కోవచ్చున్నారు. ఆన్లైన్ కు విద్యార్థి చదువుతున్న స్టడీ సర్టిఫికెట్ తల్లితండ్రులు, విద్యార్థి ఆధార్ కార్డు నెంబర్లు ఆన్లైన్ లో పొందుపరచాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు 125 రూపాయలు బీసీ ఓసీలకు 200 రూపాయలు ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఏప్రిల్ 12వ తేదీన ఆదివారం ఏపీ మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ తెలియజేశారు విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఏపీ మోడల్ స్కూల్ లో అప్పగించాలన్నారు.

- ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం ప్రకృతి నాశనం?
- ఫారెస్ట్ అధికారుల చేతివాటంతో చెలరేగిపోతున్న నల్లబంగారం వ్యాపారస్తులు...
- బర్నింగ్ పర్మిషన్లు లేకున్నా విచ్చలవిడిగా చెలరేగిపోతున్న... వ్యాపారస్తులు
- అటవీ సంపద దోచుకున్న వారికి దోచుకున్నంత?
- మూడు పూలు ఆరుకాయలుగా బొగ్గుల వ్యాపారస్తులు...
- కాలుష్యంతో రైతుల పంటలకు నష్టం:సింధనూర్ నాగరాజు

# ప్రకృతిని నాశనం చేసి

# కోట్లు సంపాదిస్తున్న బొగ్గు మాఫియా...





**రాయదుర్గం– సూర్య వాస్తవం:** రాయదుర్గం రూరల్ పరిధిలోని వేపరాల, కనేకల్లు మండలం లచ్చుమేరీ గ్రామ సమీపంలో అక్రమ బొగ్గుబట్టీలు నిర్వహించడంతో ప్రభుత్వ సంపదను, దోచుకోవడంతో, ప్రకృతిని నాశనం చేసి కోట్ల రూపాయలు సంపాదిస్తున్న బొగ్గు మాఫియాను అరికట్టడంలో ఫారెస్ట్ అధికారులు విఫల మయ్యారని సింధనూర్ నాగరాజ్ ఒక ప్రకటనలో పేర్కొంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా చి శీదనూరు నాగరాజు మాట్లాడుతూ.. ఫారెస్ట్ అధికారుల చేతివాటం వారి నిర్లక్ష్యంతో అడవి సంపదను దోచుకుంటున్న వ్యాపా రస్తులను అధికారులు చూచిచూన్నట్లు వ్యవ హరించడం దారుణమన్నారు. బర్నింగ్ పర్మిషన్లు లేకున్నా విచ్చలవిడిగా నియోజకవర్గంలో పచ్చని మొక్కలను నరికి, బట్టీల ద్వారా బొగ్గులు తయారుచేసి కర్ణాటక ప్రాంతానికి తరలిస్తూ కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్న నల్ల బొగ్గుల మాఫియా మూడు పూలు ఆరు కాయలుగా వ్యాపారస్తులు చెలరేగిపోతున్న, ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారిందని ఆయన మండిపడ్డారు. సంపదను పర్యావరణానికి తీవ్రము ఉప్పు వాటిల్లుతుంది. స్థానికులు శ్వాస సంబంధ రోగాల బారిన పడుతున్నారు. అక్రమార్కులు అటవీ శాఖ అధికారుల కళ్ళుగప్పి ప్రభుత్వ ఆదాయానికి గండి పుట్టి కోట్లకు పొడగలు ఎక్కుతున్నారు. వేపరాల గ్రామంలో బొగ్గుల బట్టీల నిర్వాహకుడు అనుమతులు తీసుకున్న కీలాన్స్ తో పాటు అన్నదికారికంగా పెద్ద ఎత్తున ఓపెన్ బట్టి లలో బొగ్గులు కాలుస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడు. గ్రామంలో



విపరీతమైన కాలుష్యం ఏర్పడుతోంది. అధిక లోడుతో ట్రాక్టర్లలో కలప తరలించడం ప్రమాదకరంగా ఉన్నప్పటికీ సంబంధిత రవాణాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. బట్టీలలో కార్మికులకు కనీస సదుపాయాలు కల్పించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు. బాల బాలికలు చదువుకు దూరం అవుతున్నారు. పని చేసే చోట మహిళా కార్మికులకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా బట్టీల నిర్వాహకులు సౌకర్యాలను విస్మరించారు. వేపరాల లచ్చుమేరీ గ్రామాల్లో అనధికారిక బొగ్గుల బట్టీల నుంచి తయారవుతున్న కోట్ల రూపాయల విలువ చేసే నల్లబంగారం రాత్రికి రాత్రి పక్క రాష్ట్రాలకు తరలి పోతోంది. అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ, అక్రమంగా స్థానిక పోలీస్ అధికారులు చర్యలు తీసుకుని బొగ్గుల మాఫియాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పర్యావరణ, రెవిన్యూ, శాఖ మరియు స్థానిక పోలీస్ వారు అధికారులు దృష్టి దృష్టి లేకుండా. రాత్రులు నడు స్తున్న అక్రమ బట్టీలు పై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ సమీపంలో గత కొద్ది నెలలుగా బొగ్గుల బట్టీలు బాగా పెరుగుతున్నాయి. రాత్రి సమయంలో రహస్యంగా నిప్పు పెట్టి అడవి కల్పన కాల్చి బొగ్గులు తయారు ప్రస్తుతం ఈ ప్రాంతాలలో పదుల సంఖ్యలో పట్టీలు నిర్వర్తిస్తున్నారు. ఒక బట్టి నుంచి 100 క్వింటాళ్ల బొగ్గు తయారవుతుంది. ముడి సరుకు అడవి నుంచి ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి కలప దుంపలు తీసుకురావడం జరుగుతుంది. పర్యావరణ ప్రభావం చాలా ఎక్కువ భారీ పొగా కాలుష్యం వల్ల స్థానికులు శ్వాస సంబంధిత సమస్యల మరియు పంటలు దెబ్బ తినడం అటవీ సంపద నాశనం కావడం జరుగుతుంది. అటవీ శాఖ చట్టం 1980 ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలు పర్యావరణ అనుమతులు లేకుండా కొన్ని నడుస్తున్నాయి. కొన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇచ్చినా అనుమతులు ఒక విధంగా ఉంటే వీరు నియమ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రాత్రంతా పొగతో ఊపిరాడకుండా ఉంటుంది పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుంది. అటవీశాఖ అధికారుల, స్థానిక పోలీసులు, ఎమ్మార్వో స్పందించాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు చాలా సార్లు దీనిపై కంప్లైంట్ చేసినా ఎవరు స్పందించడం లేదని వాపో తున్నారు. అటవీ శాఖ పోలీస్ పర్యావరణ శాఖ వెంటనే దీనిపై రైడ్ చేసి పట్టిలను కూల్చివేయాలని అక్రమ బొగ్గు రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల ఆరోగ్యం పర్యావరణ రక్షణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది. దీనిపైన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ కలెక్టర్ దృష్టికి అదేవిధంగా రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళుతుందని తెలియజేస్తున్నాను. అప్పటికి స్పందించకపోతే ఉద్యమ రూపంలో సమాధానం చెబుతుందని తెలియజేస్తున్నాం అన్నారు.





# స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర



**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి పురపాలక సంఘం పరిధిలో ప్రజలను మమేకం చేస్తూ గుత్తి మున్సిపల్ కమిషనర్ బి జబ్బార్ మియా ఆధ్వర్యంలో గుత్తి కోటలో జీరో వేస్ట్ లిట్టర్ గవర్నర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు, ఇంటి చెత్తను మున్సిపల్ వారికి ఇచ్చేటప్పుడు తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసి తడి చెత్తను ఇంటివద్దనే కంపోస్ట్ రూపంలో మార్చి, పొడి చెత్తను మాత్రమే ఇంటి వద్దకు వచ్చిన పారిశుధ్య కార్మికుడికి ఇవ్వడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, దోమలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికీ ఎప్పుడూ నిల్వనీటి ని పడివేయ డం, సింగిల్ యూ సేజ్ బ్యాన్ ప్లాస్టిక్ ను వాడకుండా కేవలం పర్యావరణ హిత వస్తువులను మాత్రమే వాడండి అని చెప్పారు. ఈ కార్య క్రమంలో కమీషనర్ బి జబ్బార్ మి యా,మున్సిపల్ మేనేజర్ పి రామ్ బాబు సానిటర్ ఇన్స్పెక్టర్ మహబూ బ్ బాషా మెప్మా సిఓ చంద్ర శేఖర్, మున్సిపల్ సిబ్బంది మరియు సచి వాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# చెత్త రహిత పట్టణంగా తీర్చిద్దేందుకు పాటుపడదాం

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన సదస్సు





**పులివెందుల – సూర్య వాస్తవం:** స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా " జీరో లిట్టర్ ఫ్రీ గవర్నెన్స్ కార్యక్రమాన్ని పులివెందుల మునిసిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు, మునిసిపల్, సచివాలయ సిబ్బందికి, మెప్మా సిబ్బందికి మహిళ కళాశాల విద్యార్థులకు శుభ్రత ప్రాముఖ్యత, చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలు, విద్యార్థులు తమ ఇళ్లు, పాఠశాల మరియు పరిసరాలను శుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోని పులివెందుల పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిద్దేందుకు పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా అందరూ కలిసి "స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పా ర్నపల్లి కిషోర్, కో ఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి, ఖాదర్, పట్టణ ప్రజలు, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సచివాలయ, మునిసిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ సోదరుని పరామర్శించిన వైఎస్ మనోహర్ రెడ్డి

## పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా


**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలో ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కౌన్సిలర్ ఖాదర్ బాషా సోదరుడు లతీఫ్ ను శనివారం మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, వైసిపి నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధితుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యుల సూచనలు పాటిస్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్ ,పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ ఛైర్మన్ రసూల్, నూరుల్లా, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ముఖ్య లక్ష్యం

- పరిశుభ్రతకు కొత్త దిశగా మహత్తర అడుగు!

- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి



**వేముల – సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ రథం" కార్యక్రమం వేములలోని ఎంపీడీఓ కార్యాల యంలో ఘనంగా ప్రారంభమైంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతను పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం.లిఈ కార్యక్రమాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి సోదరుడు పేర్ల శేషా రెడ్డి, ఎంపీడీపీ గంగాదేవి, డీడీఓ విజయలక్ష్మి జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలు ఇనుము, ప్లాస్టిక్, గాజు సీసాలు వంటి పొడి చెత్తను "స్వచ్ఛ రథం" వాహనానికి అందిస్తే, అందుకు ప్రతిఫలంగా తగిన వంట వస్తువులను అందజేస్తామని తెలిపారు.లిచెత్తను వర్గీకరించి ఇవ్వడం ద్వారా గ్రామం పరిశుభ్రంగా ఉండటమే కాకుండా, ప్రజలకు ఉపయోగకరమైన ప్రోత్సాహకాలు కూడా లభిస్తాయని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో వేముల మరింత స్వచ్ఛంగా, ఆరోగ్యకరంగా మారాలని నాయకులు ఆకాంక్షించారు.




# చెత్తను ఇవ్వండి.. సరుకులను తీసుకోండి

- 'స్వచ్ఛ రథం' ప్రారంభించిన జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి





**పులివెందుల – సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ రథం" కార్యక్రమం పులివెందులలోని ఎంపీడీఓ కార్యా లయంలో ఘనంగా ప్రారంభమైంది. పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రజలను భాగస్వాములను చేస్తూ ప్రభుత్వం ఈ వినూత్న పథకాన్ని రూపొందించిందని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లలోని ప్లాస్టిక్, పాత పేపర్లు, గాజు వస్తువులు మరియు ఈ–వ్యర్థాలను ఈ – వేస్ట్ ఇంటి వద్దకే వచ్చే స్వచ్ఛ రథానికి అందించాలని కోరారు. ఆ వ్యర్థాలను అక్కడికక్కడే తూకం వేసి, వాటి విలువకు సమానమైన నిత్యావసర సరుకులను ప్రజలకు అందజేయడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం ప్రధానంగా మూడు లక్ష్యాలతో ముందుకు సాగుతోందని లతా రెడ్డి పేర్కొన్నారు: వ్యర్థాలను సంపదగా మార్చడం పనికిరాని వస్తువుల ద్వారా ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడం. పరిశుభ్ర గ్రామాలే ధ్యేయం: ప్రతి గ్రామాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దడం. పర్యావరణ పరిరక్షణ: ప్లాస్టిక్ వంటి ప్రమాదకర వ్యర్థాలను సక్రమంగా సేకరించి పర్యావరణాన్ని కాపాడటం.

ఈ కార్యక్రమంలో పులివెందుల మండల వైస్ ఎంపీపీ, ఆర్.తుమ్మలపల్లె ఎంపీటీసీ విశ్వనాథ రెడ్డి, పులివెందుల మండల టీడీపీ ఇంచార్జ్ జగన్ మోహన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు,యన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.స్వచ్ఛతే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ, ప్రభుత్వానికి సహకరించి స్వచ్ఛ గ్రామ నిర్మాణంలో భాగస్వాములు కావాలి" అని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## అభివృద్ధి పనులు

# పారదర్శకంగా, నాణ్యతతో జరగాలి

### - క్షేత్రస్థాయిలో పరిశీలించిన బి.టెక్ రవి



**తొండూరు - సూర్య వాస్తవం:** తొండూరు మండల కేంద్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ బి.టెక్ రవి పర్యటించి, పలు అభివృద్ధి పనులను మరియు ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా తొండూరు గుండా వెళ్తున్న నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులను తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి తో సహా పరిశీలించారు. అభివృద్ధి పనులు పారదర్శకంగా, నాణ్యతతో జరగాలని, ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన ఈ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలంలోని ఎస్సీ కాలనీని సందర్శించిన బి.టెక్ రవి అక్కడి దుర్భరమైన డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు కాలువలు పూడికపోయి, మురుగు నీరు రోడ్లపైనే ప్రవహిస్తుండటం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. తక్షణమే ఎస్సీ కాలనీలో పూడికతీత పనులు చేపట్టి, శాశ్వత డ్రైనేజీ వ్యవస్థకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెఇఇ మెయిన్స్ సాధించిన పేస్ కళశాల విద్యార్థులు

### - విద్యార్థులను అభినందించిన అధ్యాపకులు



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రొద్దుటూరు పట్టణం లోని మోడమీదిపల్లె బైపాస్ రోడ్డులో ఉన్న పేస్ ఐఐటి మరియు నీట్ అకాడమీ కళాశాలకు చెందిన గడ్డ. మహమ్మద్ సాహిల్, షేక్ ఇస్రా అమిన్ జెఇఇ మెయిన్స్ సాధించారు. ఈ సందర్భముగా కళశాలలో జెఇఇ మెయిన్స్ సాధించిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భముగా డైరెక్టర్ డాక్టర్ షాకీర్ ఖురేషి మాట్లాడుతూ మా కళాశాలలో చదువుతున్న మహమ్మద్ సాహిల్, జెఇఇ మెయిన్స్ 99.14శాతం, అలాగే షేక్ ఇస్రా అమీన్ 91.9శాతం. శాతం సాధించారని తెలిపారు . కళాశాల ప్రారంభించిన సంవత్సరములోనే జెఇఇ మెయిన్స్ అత్యదిక మార్కులు సాధించడం పట్ల అధ్యాపకుల కృషి ఎంతో ఉందన్నారు. అధ్యాపకులు కల్యాన్ మాట్లాడుతూ జెఇఇ మెయిన్స్ లో విద్యార్థుల కృషి, పట్టుదల ఎంతో ఉందన్నారు, భవిష్యత్తులో మరిన్ని ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి మాట్లాడుతూ మా కళాశాల విద్యార్థులు జెఇఇ మెయిన్స్ విజయం సాధించడం ఆనందదాయకంగా ఉందన్నారు. అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## శ్రీ వృషభలేశ్వర స్వామి దేవస్థానంలో షీల్డ్ టెండర్ బహిరంగ వేలం

### - కార్యనిర్వహణాధికారి సుభాష్





**వేంపల్లె - సూర్య వాస్తవం :** శ్రీ వృషభ చలేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలకు పూలమాలలు సప్లై చేయి హక్కునకు, తలనీలాలు పోగు చేసుహక్కు లకు( ఒక సంవత్సర కాలం అనగా01.03.2026 నుండి28.02.2027 వరకు) శనివారం ఉదయం 10 గంటలకు షీల్డ్ టెండర్లు, బహిరంగ వేళమునిర్వహించగా, పూలమాలలు సప్లై చేయి హక్కు నకు నలుగురు టెండర్దారులు షీల్డ్ టెండర్లు వేయడం జరిగినది అని తెలిపారు. అందులో మిగిలిన ముగ్గురి కంటే కే. విజయకుమార్ కొండవాండ్లపల్లి, చక్రాయపేట మండలం వారు మొత్తము రూ. 810లకు టెండర్ షెడ్యూల్ నందుకోట్ చేసి, లోయస్టు టెండర్దారునిగా నిలిచారు. తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కునకు డిపాజిట్లు ఎవరు చెల్లించనందున వాయిదా వేయడం జరిగింది. సదరు టెండర్లు పర్యవేక్షణకు ప్రొద్దుటూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ దేవాదాయ శాఖ వారు హాజరయ్యారు. అదేవిధంగా దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ పి.వి.రమణ, పాలక మండలి సభ్యులు హాజరయ్యారని తెలిపారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

### -ప్రత్యేక అలంకారంలో వీరాంజనేయ స్వామి



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాఘ మాసం సందర్భంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వా హకులు మాట్లాడుతూ ప్రతి శనివారం మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయా నికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగు తుందన్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై విస్తృత అవగాహన అవసరం

### - ఆర్డీవో శ్రీనివాస్

**- సూర్య వాస్తవం :** ఆర్డీవో కార్యాలయం గుంతకల్లులో డివిజన్ స్థాయి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ విశృత స్తాయి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం 10.30 గంటలకు ఆర్డీవో ఆఫీస్ గుంతక ల్లులో ఆర్‌డిఓ ఛాంబర్‌లో లింగ నిర్ధారణ కమిటీ సలహా సమీక్షా సమావేశం ఆర్డిఓ ఏబివిఎస్ బి.శ్రీనివాస్ అధ్యక్షతన డివిజన్ స్థాయి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కమిటీ సలహా సంఘం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. డికాయి ఆపరేషన్లు క్రమం తప్పకుండా చేయాలి, ఆడ పిల్లల నిష్పత్తి తక్కు వగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంత ప్రజలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్కానింగ్ కేంద్రములను ఆకస్మికంగా తనిఖీలు చేసి వారి కేంద్రంలో ఉన్న రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని పి.సి.పి. ఎన్.డి.టి. చట్టం 1994 మరియు నిబంధనలు, క్రింద స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులకు కఠిన చర్యలు తీసుకుం టానని తెలిపారు. డిపిఎమ్ఓ డాక్టర్స్ శ్రీనివాస్ మాట్లాడుతూ అవగాహన కార్యక్రమం విస్తృతంగా చేయాలని గ్రామ స్థాయిలో ఆడపిల్లలు గల తల్లిదండ్రులను ఇద్దరికీ అవగాహన చేయాలని తెలిపారు. ఐసిడిఎస్ పిడి అరుణకుమారి మాట్లాడుతూ స్కూల్ డ్రపౌట్స్ రాపోర్ట్స్ పిల్లల మీద దృష్టి సారించాలని అలాగే యుక్త వయసు పిల్లలకు బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేడియాల జిస్ట్ డాక్టర్ పవన్, గైనకాలజిస్ట్ డాక్టర్ సుజాత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గంగాధర్, అరుణ, సిడిపిఓ లు ఉరవకొండ శ్రీదేవి, గుత్తి ఎల్లమ్మ, తాడిపత్రి సజిద బేగం, అంగన్వాడి సూపర్వైజర్లు, మున్సిపల్ కార్యాలయం నుండి మోహన్, మెప్మా, డిప్యూటీ హాల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, వేణుగోపాల్ మహిళా పోలీస్ పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి పట్టణం పట్టణంలోని ఫుట్బాల్ గ్రౌండ్లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో శనివారం ఉదయం మాతృభాష దినోత్సవం కార్యక్రమం అ సోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాం బ,కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు ఆధ్వర్యంలో మాతృ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా మా తెలుగు తల్లి చిత్ర పటా నికి కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు,సెక్రెటరీ రామ్ మోహన్ పూల మాల వేసి నివాళుల ర్పించారు.జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి మాట్లా డుతూ కన్న తల్లి ప్రేమ ఎటు వంటిదో మాతృభాషపై అనురాగం, ఆప్యాయత అటువంటి ది. ప్రతి ఒక్కరికి భారత దేశం లో ఆయా రాష్ట్రంలో మాతృ భాష పై మక్కువ ఉన్న విషయం అందరికి తెలిసిందే.1 952 ఫిబ్రవరి 21 న ఐ క్యరా జ్య సమితి మాతృభాష దినో త్సవాన్ని ప్రారంభించింది.అ ప్పటి నుండి ఆయా రాష్ట్రాలలో మాతృభాషను ప్రభుత్వ ఉత్తర్వులు కూడా వారి భాష లలోనే రూపొందించి చట్టాల ను అమలు చేశారు. మనము తెలుగు వాళ్లము తెలుగులో నే మాట్లాడుకుందాము. తేట గీతి తెలుగు తేనె లాంటి పలుకు తెలుగు. కన్నతల్లి లాంటి తెలుగు మనం ఉన్న భూమి తెలుగు. వెలుగు ఎల్లవేళలా తెలుగు జై తెలుగు జై జై తెలుగు అని కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ,కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు, సెక్రెటరీ రామ్ మోహన్, నారాయ ణరెడ్డి, దేవదాస్, లక్ష్మి నారాయణ రెడ్డి, నారాయణ శెట్టి, చెన్నారెడ్డి, ఫక్రుద్దీన్, విజయ భాస్కర్ రెడ్డి, నరసింహులు, ఓబులేసు మొదలగు వారు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డికి వివాహ మహోత్సవ ఆహ్వానం



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :** సింహాద్రిపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నపూస రామ్మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ లక్ష్మీ పద్మజ దంపతుల కుమార్తె రేణుక రెడ్డి, రాహుల్ రెడ్డి వివాహ మహోత్సవాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అందజేశారు. శనివారం తాడేపల్లిగూడెం లోని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నివాసంలో సింహాద్రిపురం మాజీ మార్కెట్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి తన కుమార్తె వివాహం మార్చి 6 వ తేదీన పులివెందులలోని ఏ సి ఎస్ ఆర్, కళ్యాణమండపం నందు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వివాహ వేడుకలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని వివాహ పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి రామ్మోహన్ రెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని అవకాశాన్ని బట్టి తప్పక హాజరవుతానని రామ మోహన్ రెడ్డికి హామీ ఇచ్చారు.

## శ్రీ మేధా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థుల మేధస్సు

### - విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసే సైన్స్ ఫెయిర్






**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :** సింహాద్రిపురంలోని శ్రీ మేధా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు శనివారం నాడు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు తమ మేధస్సుతో తిర్చిదిద్ది ప్రధర్శించిన విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలు పలువురి ప్రశంసలు పొందాయి ఇతర స్కూల్ లోని విద్యార్థిని విద్యార్థులు మండల ప్రముఖులు ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించి మున్ముందు ఆ నైపుణ్యం సమాజానికి తోడ్పడేలా కృషి చేయాలన్నారు. ఇలాగే తమ విద్యార్థులు ప్రతిభను చాటి ముందుకు నడవాలని ఆకాంక్షించారు. విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ ఇలా దాడులు చేసుంటే బీజేపీ అధికారంలోకి వచ్చేదా

- కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడి పిరికిపంద చర్య
- మతతత్వ పార్టీకి రాష్ట్రంలో చోటు లేదు
- దాడిని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మౌలానా నవాజ్ బియాబానీ చిష్తిఉల్ ఖాద్రీ





**అనంతపురం - సూర్య వాస్తవం:** కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై బిజెపి నాయకులు, యువమోర్చా కార్యకర్తలు దాడి చేయడం నీతిమాలిన పిరికిపంద చర్య అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మౌలానా నవాజ్ బియాబానీ చిష్తిఉల్ ఖాద్రీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం నాడు అయన కాంగ్రెస్ కార్యాలయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ...... కాంగ్రెస్ కార్యాలయం పై దాడి చేయడం, గేటును డ్యామేజ్ చేసి, ఫ్లెక్సీలు చింపివేయడం మా కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీని కఠిన పదజాలంతో విమర్శించడం బిజెపి గుండాలకే తగునని జిల్లాలో ఎప్పుడు ఎరగని రీతిలో అధికార మదంతో మతతత్వ పార్టీ అయినా బిజెపి పార్టీ నాయకులు యువ మోర్చా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడికి పునుకున్నరన్నరు. దేశం, జిల్లాలో ఇంతవరకు ఏ పార్టీ కూడా ఒక పార్టీ ఆఫీస్ పైకి మరో పార్టీ రాలేదు దాడి చేయలేదు అది అనంతపురం సంస్కృతి కాదన్నారు. ఈ మతతత్వ ప్రేరేపిత పార్టీ అయినా బిజెపి వాళ్లు ఈ సంస్కృతిని తెరలేపారన్నారు. భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని మతాల వాళ్లు అన్నదమ్ములుగా కలిసి ఉన్నారని ఇక్కడ మతతత్వ పార్టీలకు చోటు లేదని.... కులమతాల మధ్య చిచ్చుపెట్టి బీజేపీ లబ్ధి పొందాలని అనుకుంటే ఇక్కడ బీజేపీ పప్పులు ఉడకవు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇలా దాడులు చేసి ఉంటే మీరు అధికారంలోకి వచ్చేవారా అంటూ ప్రశ్నించారు.బిజెపి నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని, పోలీసులు వెంటనే కేసులు నమోదు చేసి దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాకీర్ హుసేన్, జబిఉల్లా, మోదీన్ భాషా, సీనియర్ నాయకులు వాసు పాల్గొన్నారు.

## మహిళల భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్, సైబర్ క్రైమ్‌పై కళా జాతర ద్వారా అవగాహన

- సీఐ.నరసింహులు





**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లెలో డీఎస్పీ మురళి నాయక్ అధ్యక్షతన మహిళల భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్, సైబర్ క్రైమ్ అలాగే రోడ్డు సేఫ్టీపై కళా జాతర ప్రోగ్రాం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సీఐ. నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు డయల్ 112 సేవలు, శక్తి యాప్ వినియోగం, బాల్య వివాహాల నివారణ, వరకట్న వేధింపులు మరియు కుటుంబ హింసపై చట్టపరమైన చర్యల గురించి వివరించారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేదా వేధింపులు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని, పోలీస్ శాఖ తక్షణమే స్పందిస్తుందని సీఐ. నరసింహులు తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం ద్వారా వేగంగా సహాయం పొందవచ్చని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.వరకట్న వేధింపులు, కుటుంబ హింస వంటి సమస్యలను మహిళలు సహించకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సీఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని హెచ్చరించారు అంతేకాకుండా సైబర్ క్రైమ్ నుండి అప్రమత్తంగా ఉండాలని అంతేకాకుండా వాహనాలు నడిపేటప్పుడు సేఫ్టీ తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో చట్టాలపై అవగాహన పెరిగి, తమ భద్రతపై మరింత జాగ్రత్త వహించే అవకాశం ఉంటుందని సిఐ నరసింహులు పేర్కొన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలు, మహిళల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి....

- జిల్లా ఎస్పీ పి జగదీష్
- ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ
- గ్రామాలలో ప్రశాంతతే ధ్యేయంగా శాంతిభద్రతలపై కట్టుదిట్టమైన చర్యలకు ఆదేశాలు





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా పరిధిలోని ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ పి. జగదీష్ శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, మండల పరిధిలోని గ్రామాలలో శాంతిభద్రతల పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు.

**స్టేషన్ నిర్వహణపై సమగ్ర పరిశీలన**

ఆత్మకూరు పోలీస్ స్టేషన్ తనిఖీ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సీసీ కెమెరాల పని తీరు, లాకప్ గది భద్రతా ప్రమాణాలు, సిబ్బంది గదుల నిర్వహణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ రికార్డుల నిర్వహణ, ఎఫ్ఐఆర్ నమోదు విధానం, పెండింగ్ కేసుల పురోగతి, బీట్ పుస్తకాలు, జనరల్ డైరీ నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు. రికార్డులు సమయానికి అప్‌డేట్ చేయాలని, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.

**శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి**

మండల పరిధిలోని గ్రామాల వారీగా శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షిస్తూ, సమస్యాత్మక గ్రామాలను గుర్తించి నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. వివాదాస్పద అంశాలు ముందుగానే గుర్తించి సమన్వయ సమావేశాల ద్వారా పరిష్కరించాలని సూచించారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేలా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయాలని తెలిపారు.

**రోడ్డు ప్రమాదాల నియంత్రణ -- చట్టపరమైన చర్యలు**

రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనం నడిపేవారిపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రమాద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

**సైబర్ నేరాలు, బాల్య వివాహాల నిరోధంపై అవగాహన**

సైబర్ నేరాల పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని, మోసపూరిత కాల్స్, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామ పెద్దలు, మహిళా సంఘాలతో సమన్వయం పెంచాలని సూచించారు. అలాగే మహిళలు, బాలల రక్షణలో భాగంగా పోక్సో యాక్ట్ అమలు పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**సీజ్ చేసిన వాహనాల డిస్పోజల్**

పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటికే సీజ్ చేసిన వాహనాల డిస్పోజల్ ప్రక్రియను వేగవంతం చేయాలని, కోర్టు ఆదేశాల మేరకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**సిబ్బందికి మార్గనిర్దేశం**



సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం వంటి అంశాలపై ఎస్పీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పోలీస్ స్టేషన్ ప్రజలకు నమ్మకమైన కేంద్రంగా నిలవాలని, ప్రతి ఫిర్యాదును సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎస్సై గౌతమ్, ఆత్మకూరు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలో అనంతపురం జిల్లా డ్వామా పీడీ సలీం భాషా ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావే దిక సదస్సు నిర్వహించారు. మండలంలోని 24 పంచాయతీలలో గత సంవత్సరం మార్చి 31 నుం డి 2026 ఫిబ్రవరి మాసం వరకు మ హాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అమలైనటు వంటి పనుల జాబితాను పరిశీలించారు. అందులో భాగంగా మస్టర్లలో సంతకాలు లేకపోవడం, జరిగిన పనులలో వివరాలు సరిగా నమోదు కాకపోవడం,పనులు కల్పించిన ప్రాంతంలో కూలీలకు సౌకర్యాల కొరత వంటి సంఘటనలు అధికారుల దృష్టికి రావడంతో తీవ్ర ఆగ్రహం వెల బుచ్చారు.నిబంధనలు ఉల్లంఘించిన ఉపాధి హామీ సిబ్బందిపై జరిమానాలు విధించారు. ఇలాంటి సంఘ టనలు పునరావృత్తమైతే మరింత కఠిన చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు. అనంతరం ప్రజా వే దిక సదస్సును కొనసాగించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు డై రెక్టర్ సుధాకర్ రెడ్డి,ఎంపీడీవో ప్రభా కర్ నాయక్, ఏపీవో మద్దిలేటి, పంచాయతీరాజ్ ఏఈ మల్లేష్ నాయక్, గృహనిర్మాణ శాఖ ఏఈ సూర్యనారాయణ, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాలొన్నారు.

## కంబగిరి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి





**ప్యాపిలి- సూర్య వాస్తవం:** ప్యాపిలి మండలంలోని ఎర్రమల కొండల నడుమ కునుకుంట్ల గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కంబగిరి స్వామి ఆలయాన్ని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి యువ నాయ కురాలు కోట్ల నివేదితమ్మ, భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి అర్చకులు వేదమంత్రాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల ఆయురారోగ్యాలు, సుభిక్షం, శాంతి సమృద్ధులు కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై అధికారులు మరియు స్థానికులతో సమీక్షించారు. భక్తుల రాకపోకలకు సౌకర్యవంతమైన మార్గాలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలు మెరుగుపర్చాలని సూచించారు. ఆలయ ప్రాంతం ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందేలా తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అనంతరం స్థానిక భక్తులు, నాయకులతో కలిసి ఆలయ ప్రాంగణంలో పరస్పర చర్చలు జరిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### -పులివెందుల ప్రజా దర్బార్‌లో బీటెక్ రవి



**పులివెందుల- సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి 'ప్రజా దర్బార్' నిర్వహించడం జరిగింది.లి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సామాన్యులకు న్యాయం చేయడమే ఈ ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. బాధితుల నుండి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో ఆయన ఫోన్ ద్వారా మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం వహించకూడదని అధికారులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. నిరంతరం ప్రజల చెంతకు పాలనను తీసుకెళ్లి, పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పునరుద్ఘాటించారు.

# అంతర్ జిల్లా దొంగలు అరెస్ట్

- రూ. 25 లక్షల విలువైన 143 గ్రాముల బంగారం, 500 గ్రాముల వెండి, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం
- వివరాలు వెల్లడించిన అనంతపురం అర్బన్ డీఎస్పీ



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం:** అనంతపురంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్ జిల్లా దొంగలను అనంతపురం మూడవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ. 25 లక్షల విలువైన 143 గ్రాముల బంగారం, 500 గ్రాముల వెండి ఆభరణాలతో పాటు రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులలో ఒకరైన బాషఅలియాస్ కురుబ రామాంజినేయులు పాత నేరస్థుడని, అతనిపై 15 కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు.

**వీరి దొంగతనాల పద్ధతి....**

తాళం వేసిఉన్న ఇళ్లను ముందుగా గమనించడం, యజమానులు బయటకు వెళ్ళిన సమయాన్ని నిర్ధారించడం...రాత్రి వేళల్లో తక్కువ రాకపోకలున్న ప్రాంతాలను లక్ష్యంగా ఎంచుకోవడం... ఇనుప రాడ్లు, కట్టర్లు ఉపయోగించి తాళాలు, బీరువాలు పగులగొట్టడం... కేవలం బంగారు, వెండి ఆభరణాలను మాత్రమే అపహరించడం... దొంగ సొత్తును దాచిపెట్టి, అమ్ముకోవడం... నేర సమయంలో వాహన నంబర్ ప్లేట్‌ను కప్పి గుర్తింపుకాకుండా జాగ్రత్తలు తీసుకోవడం

**వీరి పరిచయం ఇలా :**

నిందితుడు బాష బేల్దారి పనులు చేస్తూ జీవనము, అతను చేసే పని వలన వచ్చే డబ్బులు అతని జల్సాలకి సరిపోనందున, తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు చేసి సులభంగా డబ్బులు సంపాదించుకోవచ్చు అని భావించాడు. గతంలో గుంతకల్ టౌన్, అనంతపురము 1 టౌన్, 3 టౌన్, 4 టౌన్ పోలీస్ స్టేషన్ల పరిదిలో దొంగతనాలు చేయగా అనంతపురము 4 టౌన్ పోలీసులు అరెస్టు చేసి జైలుకి పంపారు. ఆ దొంగతనం కేసులలో కొన్ని కేసులు కొట్టివేశారు, కొన్ని కేసులలో శిక్షలు పడ్డాయి. పామిడి పోలీస్ స్టేషన్ పోక్సో కేసులో కోర్టు వారెంటు పై అరెస్టు చేసి కడప జైలు కి పంపగా అక్కడ వల్లెపు ప్రసాద్ తో పరిచయం ఏర్పరు చుకొని, జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత ఇద్దరు కలిసి కడప టౌన్ లో రెండు మోటార్ సైకిల్ లు, మూడు ఇండ్లలో, మరలా గుత్తి, బుక్కరాయసముద్రం, అనంతపురము 1 టౌన్, 3 టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు చేసి, దొంగలించిన బంగారు ఆభరణాలను బాష ఇంటిలో దాచి పెట్టి ఈ దినం వాటిని అమ్ముకుందాము అని అనంతపురము టౌన్ లోకి వారు దొంగలించిన మోటార్ సైకిల్స్ లలో వస్తూ వుండగా పట్టుబడినారు. బాష అలియాస్ కురుబ రామాంజి నేయులు పాత నేరస్తుడు. ఇతనిపై ఇప్పటి వరకు 15 కేసులు ఉన్నాయి. ఇందులో ఇళ్ల దొంగతనాలతో పాటు ఫోక్సో కేసు, మర్డర్ కేసు కూడా ఉన్నాయి. తాళాలు వేసి ఖాళీగా ఉన్న ఇళ్లలో దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు ప్రత్యేక పోలీసు బృందాల ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో 21-02-2026 న స్థానిక నడిమివంక వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో హోండా యాక్టివా, సీబీ షైన్ పై అనుమానాస్పదంగా వస్తూ ఈ ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా అప్రమత్తమయ్యారు. అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో సి.ఐ లు రాజేంద్రనాథ్ యాదవ్, జయపాల్ రెడ్డి, శేషగిరి, రాగిరి రామయ్య, ఎస్సైలు రాజశేఖర్ రెడ్డి, తులశన్నల ఆధ్వర్యంలో అనంతపురం త్రీటౌన్ మరియు సిసిఎస్ పోలీసు సిబ్బంది సంయుక్తంగా అరెస్టు చేశారు.




# 26న శ్రీ వెంకటాద్రి స్వామి పట్టాభిషేకం

## - వేలాదిమంది భక్త జన సందోహం మధ్య మూడు రోజుల కార్యక్రమాలు



**బ్రహ్మంగారి మఠం – సూర్య వాస్తవం:** రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానం. కాలజ్ఞాన సృష్టి కర్త, భూత భవిష్యత్ వర్తమాన కాలాలను సమాజానికి చాటిచెప్పిన గొప్ప మహానుభావుడు,సజీవ సామాది నిష్ఠ వహించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానం కు 8వ తరం 12వ మఠాధిపతులుగా శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాములవారు ఈ నెల 26 వ తేదీ పట్టాభి శేఖం తీసుకోబోతున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానం పూర్వపు మఠాధిపతులు శ్రీ వీరభోగ వసంత వేంకటేశ్వర స్వాముల వారు శివైక్యం పొందిన తరువాత 12 వ మఠాధిపతులుగా ఆయన పెద్దకుమారుడు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాములవారు అంగరంగ వైభవంగా పట్టాభిషేకం తీసుకుంటున్నారు.ఈ పట్టాభిషేకం మహోత్సవాలు ఈ నెల 24 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు భక్త జన సందోహం మధ్య జరుగుతాయని ఆయన అన్నారు. ముఖ్యంగా 26 వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాములవారు సింహాసనంపై ఆసీనులై వేదపండితుల ద్వారా మేల తాళాల మధ్య అంగ రంగ వైభవంగా పట్టాభిషేకం స్వీకరించనున్నట్లు మేనేజర్ తెలిపారు.కాబట్టి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి శిష్యబృందం, భక్తులు మఠాధిపతుల వారి శిష్యులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

# పని మనిషిగా నమ్మకంగా ఉంటూ యజమాని ఇంటికే కన్నం...

- సుమారు రూ.27 లక్షల విలువజేసే 17 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం - ఒకరి అరెస్టు
- ఫిర్యాదు అందిన మూడ్రోజుల్లోనే ఛేదించిన గుత్తి పోలీసులు



**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి అనంతపురం జిల్లా ఎస్పీ పి.జ గదీష్ ఆదేశాల మేరకు,గుం తకల్ డీఎస్పీ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివరాలు వెల్లడించిన గుత్తి సిఐ రామారావు అరెస్టయిన నింది తురాలి వివరాలు.. బెస్త సంధ్య,మా రుతి నగర్,తాడిపత్రి రోడ్, గుత్తి టౌ న్,దొంగతనం ఇలా :ప్రస్తుతం అరెస్ట యిన నిందితురాలు బెస్త సంధ్య ఏ డాదిన్నర క్రితం లింగాల రాధా ఇంటిలో పని మనిషిగా చేరింది.వృద్ధురా లైన ఈమె ఒంటరిగా నివసిస్తోంది. పిల్లలు హైదరాబాద్‌లో ఉన్నారు. వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా నివ సిస్తున్నారని గమనించి, సుమారు మూడు నెలల క్రితం ఇంట్లో దాచిన మొత్తం 22 తులాల బంగారు ఆభర ణాలు దొంగతనం చేసింది.హైదరా బాద్ కీ శివరాత్రి పండుగ కోసం పి ల్లలు వద్దకు పోవడానికి వెళ్తూ బం గారం చోరీ అయిన విషయం తెలు సుకొని మూడ్రోజుల కిందట గుత్తి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అపహరించిన 22 తులాలలో 5 తు లాలను గుత్తి లోని యూనియన్ బ్యాంక్‌లో తాకట్టుపెట్టి,మిగిలిన 17 తులాలను తన వద్ద దాచి పెట్టు కుం ది.అరెస్టు సమయంలో నిందితురాలి నుండి 17 తులాల బంగారు ఆభ రణాలను స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన 5 తులాల బంగారం విషయమై యూనియన్ బ్యాంక్ అధికా రులకు ప్రత్యేకంగా లేఖ రాసి,సంబం ధిత బంగారాన్ని పోలీసులకు అప్ప గించవలసిందిగా కోరడమైనది.ప క్కా రాబడిన సమాచారంతో ఈరో జు గుత్తి ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్.ఐ సురేష్, సి బ్బందితో వెళ్లి గుత్తి రైల్వే స్టేషన్ సమీపంలోని చిల్డ్రన్ పార్క్ వద్ద అరెస్టు చేశారు.

# ఖాద్రీశుడి బ్రహ్మోత్సవాలను కలిసికట్టుగా చేద్దాం

## - బ్రహ్మోత్సవాల నిర్వహణ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి – సూర్య వాస్తవం:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను ఈ ఏడాది అందరం కలిసి కలిసికట్టుగా నిర్వహించుకుందామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. ఈనెల 27వ తేదీ నుంచి జరగనున్న కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శనివారం సాయంత్రం ఖాద్రి ఆలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో ఆలయ డిప్యూటీ కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆర్డిఓ వివిఎస్ శర్మ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేకంగా నిర్వహించుకునే బ్రహ్మోత్సవాల కంటే ఈ ఏడాది అత్యంత వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలను నిర్వహించుకుందామని సూచించారు బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు– ఈ నెల 27 నుండి వచ్చేనెల 13వరకు 15 రోజులు





పాటు అత్యంత వైభవముగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. కదిరి ప్రాంతాన్ని టూరిజం హబ్ గా చేయాలని దృఢ సంకల్పంతో తాను ముందుకు వెళుతున్నానని అన్నారు అందువల్ల అధికారులు కూడా ఎవరి స్థాయిలో వారు సహకరించి పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవములకు వివిధ ప్రాంతముల నుండి అధిక సంఖ్యలో లక్షలాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణపై అధికారులతో పాటు పలువురు నాయకులు కూడా మాట్లాడారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థసారథి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, జనసేన నాయకులు భైరవ ప్రసాద్ ఆర్డీవో వివిఎస్ శర్మ డిఎస్పి శివన్నారాయణ స్వామి ఖాద్రీ ఆలయ ప్రధాన అర్చకులు నరసింహ చార్యులు పార్థసారథి చార్యులు, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, సీఐ లు నారాయణరెడ్డి నిరంజన్ రెడ్డి ఎక్సైజ్ సీఐ వీరారెడ్డి ఆర్టీసీ డిఎం రామకృష్ణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పెద్దన్న ట్రాన్స్కో ఏఈ చెన్నకృష్ణ మున్సిపల్ ఏఈ సందీప్, ఫారెస్ట్ అధికారి హరిప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృబాషా దినోత్సవం

**వేంపల్లె – సూర్య వాస్తవం :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. శనివారం కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేసారు. ముఖ్యవక్తగా ప్రిన్సిపాల్ ఎస్ నాగేంద్ర పాల్గొని మాట్లాడారు.'అమ్మ' ఒడిలో నేర్చుకోనే భాష మాతృ భాష అందుకే మాతృభాష ను అమ్మతో పోలుస్తారు అని తెలియజేశారు. తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ ఎల్. నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ మన మనసులోని భావాలను స్పష్టంగా హృదయానికి హత్తుకునేలా వ్యక్తపరచడానికి మాతృ భాష ఉత్తమమైన సాధనము, మాతృభాషలో చదవడం, విద్యాబోధన సాగించఢము వల్ల మానసిక వికాసము, సృజనాత్మకత పెరుగుతాయాని ఎన్నో పరిశోధనల్లో రుజువు అయ్యాయని, మరియు శ్రీకృష్ణదేవరాయలు అన్నట్లు "దేశబాషలందు తెలుగు లెస్స అని తెలిపారు."చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ బాలగొండ గంగాధర్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలములో, ఆంగ్లభాష వ్యామోహంలో పడి చలామంది తెలుగుకు, మాతృబాషకు దూరమవు తున్నారు. భాష సంస్కృతులు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి అని తెలిపారు. లైబ్రరీ సైన్స్ అధ్యక్షులుడాక్టర్ పొట్లన్న గారి మాధవరావు మాట్లాడుతూ భాష అంటే గుండెలో దాచుకునే బావోద్యోగమో లేదా సరిహద్దుల మధ్య బందీఅయ్యే వస్తువో కాదు. కన్నతల్లి లాంటిది భాష అని తెలియజేసారు. ఈకార్యక్రమంలో షఫీద్దీన్, అరవింద్, కిరణ్మయి, డాక్టర్ మల్లేశ్వరమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# 36 మంది ముద్దాయిలు అరెస్ట్

## - రూ.90,730 స్వాధీనం

**పులివెందుల క్రైమ్ – సూర్య వాస్తవం:**

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కడప షేల్కే నచికేతన్ విశ్వనాథ్, వారి ఆదేశాలతో మునుపెన్నడు లేని విధంగా గత రెండు రోజులుగా పులివెందుల సబ్ డివిజన్ పరిధిలోని మట్కా, జూదము స్థావరాలు, పేకాట క్లబ్ ల పైన డి.ఎస్.పి బుక్కే మురళి, పులివెందుల ఆద్వర్యంలో పులివెందుల అర్బన్ ఇన్‌స్పెక్టర్ సీతా రామిరెడ్డి , పులివెందుల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణ, పులివెందుల ట్రాఫిక్ పి ఎస్ ఇన్స్పెక్టర్ హాజీవల్లి,ఆర్ కె వ్యాలీ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె ఉలసయ్య, వేంపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరసింహులు దాడులు జరిపి ఏడు కేసులు నమోదు చేసి 36 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.90,730లను స్వాదినం చేసుకోవడమైంది. కావున ప్రజలు అందరూ ఎక్కడ అయినను మట్కా, జూదం ఆడుతున్నారనే సమాచారం తెలిసిన వెంటనే డి.ఎస్.పి బుక్కే మురళి, పులివెందుల, సెల్ శ్రీ-9121100545 కి తెలియజేస్తే వెంటనే వారిపైన తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )